



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం 26, ఆగస్టు, 2025


- వినాయక విగ్రహాల తరలింపు సమయంలో జాగ్రత్తలు పాటించాలి
- ప్రతి గణేష్ మండపం వద్ద ఎమర్జెన్సీ కాంటాక్ట్ వివరాలు ఉంచాలి
- ప్రతి గణేష్ మండపానికి లైన్ మెన్ విద్యుత్ కనెక్షన్ అందిస్తారు
- నవరాత్రి ఉత్సవాలు, వినాయక నిమజ్జనంపై ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



## వైభవోపేతంగా, ప్రశాంతంగా

# గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం, సూర్య(మేజర్ న్యూస్) : వైభవోపేతంగా, ప్రశాంతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వినాయక చవితి సందర్భంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా, వైభవోపేతంగా జరగాలని అన్నారు.

2లో






## ఏసీబీ వలలో వ్యవసాయ శాఖ

# అసిస్టెంట్ డైరెక్టర్

### రూ 25 వేలు స్వాధీనం చేసుకున్న ఏసిబి డీఎస్పి రమేష్

చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - మండలపరిధి లోని విద్యానగర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల సహాయ వ్యవసాయ శాఖ సంచారకుల కార్యాలయములో అసిస్టెంట్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న నరసింహారావు రూ 25 వేలు లంచం తీసుకుంటూ సోమవారం తన కార్యాలయంలో ఏసీబీ అధికారులకు పట్టుపడ్డారు. ఇందుకు సంబంధించిన వివరాలు.గతంలో ఒక ఫెర్టిలైజర్ షాప్ యజమాని యూరియా అమ్మకాల విషయంలో వ్యవసాయ శాఖ అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. 2వ పేజీలో...

## 13 మంది సైబర్

# నేరగాళ్ల అరెస్ట్

### ఎస్పీ రోహిత్ రాజు



2లో



కొత్తగూడెం క్రైమ్, సూర్య, (మేజర్ న్యూస్)- సైబర్ నేరాలకు పాల్పదుతున్న 13 మందిని అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. గత రెండు రోజులుగా ఎన్సీఆర్పీ (నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్) ద్వారా జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు అందిన ఫిర్యాదులతో టేకులపల్లి పోలీసులు, జిల్లా సైబర్ క్రైమ్ పోలీసుల సహకారంతో నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. టేకులపల్లి గ్రామంలో 13 మంది వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతూ పోలీసుల కంటబడ్డారని తెలిపారు. వీరి గురించి ఆరా తీస్తే టేకులపల్లిలో మీ-సేవ కేంద్రాన్ని నడుపుతున్న బోడా శ్రీధర్ అనే వ్యక్తికి టెలిగ్రామ్ యాప్ ద్వారా పరిచయమైన సైబర్ నేరగాళ్లు



## వివాహిత మృతిపై

# ఆందోళన



అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్) - అశ్వారావుపేట పట్టణంలో ఆదివారం పూల లక్ష్మి ప్రసన్న అనుమానాస్పదంగా మృతి చెందిన విషయం విధితమే. ఇదిలా ఉండగా మృతదేహాన్ని రాజమండ్రి ఆసుపత్రినుండి భర్త నరేష్, భర్త బంధువు దాసరి శ్రీను వస్తుండగా అశ్వారావుపేట బోర్డర్ చెక్ పోస్ట్ దగ్గరలో అంబులెన్సును ఆపి మృతురాలి బంధువులు నిందితులపై దాడి చేసారు. సమాచారం తెలుసుకున్న వెంటనే సంఘటన స్థలానికి పోలీసులు చేరుకున్నారు.

2లో



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

7లో




ABDULKALAM INSTITUTE OF TECHNOLOGICAL SCIENCES

(Approved by AICTE, New Delhi & Affiliated to JNTUH, Hyderabad, an ISO 9001: 2008 Certified Institution)

Vepalagadda (V), Sujatha Nagar (M), Bhadradri Kothagudem (Dist),TS.PIN-507120

Ph. No's: 9133397892,8639164084,9704545494.

Website: www.akits.ac.in , Email: akits.org@gmail.com

B.TECH -MANAGEMENT ADMISSION

CSD,AI&ML,CSE,EEE,CIVIL,MECH,MING,ECE

* The seats will be filled as per the guidelines issued by the TGCHE, TG EAPCET-2025 (Admissions). An additional processing fee Rs. 1200/- and Rs. 2,000/- shall be collected from the TG EAPCET-2025 qualified and non-qualified candidates respectively after the spot admission made.

Date: 21-08-2025.

Sd/-

Secretary & Correspondent

# వైభవోపేతంగా, ప్రశాంతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ





మొదటి పేజీ తరువాయి

వినాయక చవితి నుంచి నిమజ్జనం వరకు ఉత్సవాలు ఘనంగా జరిగేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, గణేష్ మండపాలకు విద్యుత్ సరఫరా, నిమజ్జనం పాయింట్ల వద్ద ఏర్పాట్లు తదితర అంశాల్లో మంచి ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. నవరాత్రి వేడుకల సందర్భంగా ఖమ్మం జిల్లాలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. గణపతి విగ్రహాల తరలింపు సమయంలో ఎక్కడా విద్యుత్ షాక్ గురికాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యుత్ మండపాల వద్ద షార్ట్ సర్క్యూట్ కాకుండా ఏర్పాట్లు చేయాలని, ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు స్వీయ నియంత్రణ పాటించాలని, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు అధికారులతో పూర్తి స్థాయిలో సహకరించాలని కలెక్టర్ కోరారు. ఖమ్మం జిల్లాలో ఉన్న 7 చోట్ల ఎక్కువ సంఖ్యలో నిమజ్జనం జరిగే ప్రాంతాల వద్ద అవసరమైన బారికేడ్లు, క్రేన్లు, విద్యుత్ సరఫరా, త్రాగునీరు, లైటింగ్ ఇతర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అన్నారు. నిమజ్జనం సందర్భంగా జిల్లాలో ఎక్కడ మద్యం అమ్మడానికి వీలు లేదని, మద్య నిషేధం కట్టుదిట్టంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి నిమజ్జనం పాయింట్ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, 108 వాహనం, పాము తేలు కాటు మందులు అందుబాటులో పెట్టాలని అన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద 3 షిఫ్టుల్లో పారిశుద్ధ్య సిబ్బంది నియమించి పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద క్రేన్ లలో అదనపు డ్రైవర్ లు, క్రెయిన్ మరమ్మత్తు చేసే మేకానిక్ లను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. నిమజ్జనం రోజు నాడు ఉదయం 6 గంటల వరకు క్రెయిన్ లు సిద్దంగా ఉండాలని అన్నారు. విగ్రహాల తరలింపు సమయంలో అడ్డు వచ్చే చెట్టు కొమ్మలను తొలగించాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద అవసరమైన మేర గజ ఈతగాళ్ళ ను షిఫ్టుల వారిగా నియమించాలని, స్విమ్మర్స్ తో ముందుగానే చర్చించి వారికి షిఫ్ట్ వివరాలు తెలియజేయాలని అన్నారు. ప్రతి వినాయక మండపం వద్ద పోలీస్, ఫైర్, విద్యుత్, హెల్త్ మొదలగు ఎమర్జెన్సీ కాంటాక్ట్ వివరాలతో కూడిన చిన్న పోస్టర్ ప్రదర్శించాలని అన్నారు. గణేష్ విగ్రహం నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఎత్తైన విగ్రహాల తరలింపు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. నిమజ్జన పాయింట్ లకు అప్రోచ్ రోడ్డు సరిగ్గా ఉండేలా చూడాలని అన్నారు. జిల్లాలో ప్రతి వినాయక విగ్రహం మండపం రిజిస్టర్ కావాలని, ప్రతి విగ్రహం వద్ద చేసే ఏర్పాట్ల వివరాలు ముందుగానే తెలుసుకోవాలని అన్నారు. విగ్రహాల తరలింపుకు అడ్డు వచ్చే ఇంటర్నెట్, కేబుల్ లను సరి చేయాలని అన్నారు. ప్రతి గణేష్ మండపానికి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వం ఉచిత విద్యుత్ కనెక్షన్ అందిస్తుందని, మండపానికి విద్యుత్ కనెక్షన్ ను లైన్ మెన్ అందిస్తారని, ప్రజలు ఎవరు అనవసరంగా విద్యుత్ కనెక్షన్ పెట్టబోయి ప్రమాదాలకు గురి కావద్దని కలెక్టర్ కోరారు. ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ నిమజ్జనం రోజు ఊరేగింపు కార్యక్రమం, చివరి పూజ సూర్యాస్తమం కంటే ముందే సాయంత్రం 4.00 గంటల ప్రాంతంలో ప్రారంభించాలని ఉత్సవ కమిటీ సభ్యులను కోరారు. నిమజ్జనం నాడు విగ్రహం తరలించే వాహనాలు ముందుగా బుక్ చేసుకోవాలని, విగ్రహం తరలించే రూట్ మ్యాప్ ఫైనల్ చేసుకోవాలని అన్నారు. వినాయక మండపం సమీపంలో ఎక్కడైనా మద్యం బెల్ట్ షాపు ఉంటే, అబ్కారీ శాఖ అధికారులు వెంటనే కట్టడి చేయాలన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు వివాదాస్పద ప్రాంతాల్లో మండపాలు పెట్టవద్దని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్, ఉత్సవ సభ్యులు, పోలీస్ అధికారులు సమన్వయంతో నిమజ్జన సమయంలో రూట్ మ్యాప్ ఫైనల్ చేయాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ వద్ద త్రాగునీటి సరఫరా సమృద్ధిగా అందుబాటులో ఉండాలని అన్నారు. ఆర్టిసి నుంచి డ్రైవర్లు, మెకానిక్ లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరపడానికి సంపూర్ణ సహకారం పోలీస్ శాఖ నుంచి అందిస్తామని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ నగరాలు, పట్టణ స్థాయిలో కూడా వినాయక నిమజ్జనం, నవరాత్రి ఉత్సవాలపై రివ్యూ సమావేశం నిర్వహించాలని అన్నారు. మున్సిపాలిటీ స్థాయిలోనే వివిధ శాఖల మధ్య కోఆర్డినేషన్ ఉండాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ, పోలీస్ బందోబస్తు, విద్యుత్ సరఫరా, ఫైర్ సేఫ్టీ చాలా కీలకంగా పరిగణించాలని అన్నారు. అనంతరం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి మట్టి గణపతి విగ్రహాల పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మ శ్రీ, టీజీ ఎన్పిడిసిఎల్ ఎస్ఇ శ్రీనివాసా చారి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, సహాయ ఎక్సైజ్ పర్యవేక్షకులు వి. వేణుగోపాల్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, జిల్లా అగ్నిమాపక అధికారి అజయ్ కుమార్, ఇరిగేషన్ అధికారి వెంకట్రామ్, జిల్లా రవాణా అధికారి వెంకట రమణ, ఆర్ అండ్ బి ఇఇ పవార్, ఖమ్మం అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, ఎఫ్.ఆర్.ఓ. నాగేశ్వర రావు, ఈఈ పంచాయతీ రాజ్ యు. మహేష్ బాబు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రవీందర్, మున్సిపల్ కమీషనర్లు, తహశీల్దార్లు, స్థంభాద్రి గణేష్ ఉత్సవ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ విద్యాసాగర్, కార్యదర్శి జైపాల్ రెడ్డి, కన్వీనర్ ప్రసన్న కృష్ణ, ఉత్సవ కమిటీ సభ్యులు సాయి కిరణ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్

మొదటి పేజీ తరువాయి

దీంతో ఆ షోకాజ్ నోటీసులు ఉపసంహరించుకోవడానికి షాపు యజమాని నుండి అసిస్టెంట్ డైరెక్టర్ ను అనేక సందర్భాల్లో కలిసిన కానీ నిరాకరించారు. దీంతో నోటీసులు ఉపసంహరించుకోవడానికి యజమాని నుండి అసిస్టెంట్ డైరెక్టర్ రూ 25 వేలు లంచం అడగడంతో అంత డబ్బులు ఇవ్వలేనని చెప్పినా కూడా కనికరించకుండా రూ 25 వేలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. దీంతో యజమాని చేసేది ఏమీ లేక ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. విషయం తెలుసుకొని రంగంలోకి దిగిన ఏసీబీ డి.ఎస్.పి వై రమేష్ తన సిబ్బందితో కలిసి ఫెర్టిలైజర్ యజమానితో వ్యవసాయ శాఖ కార్యాలయంలో అధికారికి రూ 25 వేలు లంచం ఇవ్వచుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏసీబీ డిఎస్పి రమేష్ అధికారం చేపట్టిన నాటినుంచి అవినీతిపరుల గుండెల్లో రైళ్లు పరిగెట్టిస్తున్నారు. ఎక్కడ అవినీతి జరగకుండా, ఎవరైనా అవినీతిపరులు ఎదురైతే వెంటనే మాకు సమాచారం అందించాలని తెలిపారు.

# ఆరు నెలల్లో 8.50 కోట్ల భారీ మోసం

మొదటి పేజీ తరువాయి

ఇతరులకు నగదును బదిలీ చేస్తే కమీషన్ ఇస్తామని చెప్పారని తెలిపారు. ఇతనితో పాటు టేకులపల్లి మండలానికి చెందిన మరో 12 మంది చదువుకున్న యువకులు నకిలీ పత్రాలతో 60 కరెంట్ అకౌంట్లను తెరిచి ఇతరుల బ్యాంకు ఖాతాలలోకి నగదును పంపిస్తూ కమీషన్లు పొందుతూ సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని వివరించారు. గత ఆరు నెలలుగా మొత్తం 8.50 కోట్ల రూపాయల లావాదేవీలు జరిగినట్లుగా గుర్తించడం జరిగిందన్నారు. వీరి వద్ద నుండి 12 సెల్ ఫోన్లు, ఒక బ్యాంకు పాస్ బుక్ ను స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా వీరి బ్యాంక్ ఖాతాలపై 108 ఫిర్యాదులు అందాయని అన్నారు. నిందితుల్లో టేకులపల్లి మండలానికి చెందిన బోడా శ్రీధర్, రాంపురం గ్రామానికి బోడా రాజేష్, సీవలాల్ టెంపుల్ కి చెందిన బోడా రాజన్న, సింగ్యా థండాకి చెందిన బానోత్ జగదీశ్, బిల్లుడుతండాకి చెందిన తేజవత్ నరేష్, రామాలయం స్ట్రీట్ కి చెందిన పొలెపంగు పవన్ కల్యాణ్, బద్దుతండాకి చెందిన భూక్య వీరన్న, పాత తండాకు చెందిన జాతోత్ నరేష్, టేకులపల్లి కి చెందిన బోడా జంపన్న, రాంపురం తండాకి చెందిన బోడా రాజరామ్, బద్దుతండాకి చెందిన భూక్య ప్రవీణ్, మడిదరాల థండాకి చెందిన మాలోత్ ప్రవీణ్, టేకులపల్లి లో ఇంటర్నెట్, మొబైల్ షాప్ నడుపుతున్నఉరిమల్ల భరత్ కృష్ణ లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వీరిని ఇల్లెందు కోర్టులో హాజరుపరచనునట్లు తెలిపారు. నిందితులను అదుపులోకి తీసుకోవడంలో కృషిచేసిన సీఐ బి.కృష్ణారావు, సీఐ జగదీష్ లను ఎస్పీ అభినందించారు.

# వివాహిత మృతిపై ఆందోళన

మొదటి పేజీ తరువాయి

వారిని ఆపుతుండగా నిందితుడిగా ఉన్న శ్రీను ప్రాణభయంతో ఒక్కసారిగా పోలీస్ కారులో దక్కోగా మరల దాడికి యత్నించారు. ఈ క్రమంలో నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించారు.

**భర్త ఇంటిపై దాడి**


మృతురాలు లక్ష్మీప్రసన్న నివాసం ఉంటున్న స్థలం దగ్గరకి మృతదేహాన్ని తీసుకెళ్ళి ఉంచి, అనుమానితులుగా ఉన్న మృతురాలి భర్త నరేష్ అక్క దాసరి భులక్ష్మి, దాసరి శ్రీను ఇంటిపై మృతురాలి బంధువులు దాడి చేశారు. అప్పటికే మృతురాలి బందువులు నిందితులుగా ఆరోపిస్తున్న వారు పరారీ అయ్యారు. కాగా కారు అద్దాలు ధ్వంసం చేశారు. అప్పటివరకు దాడులు చేసిన లక్ష్మి ప్రసన్న కుటుంబ సభ్యులు మొత్తం వివాదం పూర్తయిన అనంతరం తదుపరి కనుచూపుమేరలో కనపడకపోవడం అక్కడ ఉన్నవారిని ఆశ్చర్యానికి గురి చేసింది. మరల ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తిరగకుండా పోలీసులు దగ్గరుండి లక్ష్మి ప్రసన్న కుమార్తెతో అంత్యక్రియలు జరిపించారు. అన్నెం పున్నెం ఎరుగని వయసులో ఆ పసి పాపపై పడిన భారం చూసిన స్థానికుల కన్నుల నీరు చెమ్మగిల్లింది.

**సిఐ వివరణ**

మృతురాలి తండ్రి వెంకటరమణ తన కుమార్తె ను సరిగా చూసుకోక పోవడం వల్లే మరణించిందని కేసు నలుగురిపై నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం. డాక్టర్ రిపోర్టుపై కేసులో పురోహితని సమీక్షిస్తాం. ఎట్టి పరిస్థితులలో నిందితులను వదిలేదని వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్లే యూరియా కొరత

## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్




**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) -** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాలతో సోమవారం మండల కేంద్రంలో ధర్నా నిర్వహించి వ్యవసాయ శాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరతతో రైతాంగం ఇబ్బందులు పడుతుంటే రాష్ట్రంలోని మంత్రులు యూరియా కొరత లేదని ప్రకటనలు చేస్తూ రైతులను అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. సకాలంలో పంటలకు యూరియా వెయ్యకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని అయినా కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తుందన్నారు. మండలంలోని రైతులందరికీ ఒకటి రెండు కాకుండా రైతులకు సరిపడా యూరియా బస్తాలను ప్రతి రైతుకు అందించాలని కోరారు. నష్టపోయిన ప్రతి రైతాంగాన్ని ఆదుకొని ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యూరియా కొరత లేకుండా చూసి రైతాంగానికి సరిపడా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు యువజన విభాగం అధ్యక్షులు సయ్యద్ అజ్జు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నిట్ట రాములు, అధికార ప్రతినిధి తిరుకొల్లూరి రాము, పార్టీ నాయకులు గడ్డం వీరన్న, జాడి ప్రభాకర్, పొంబొన సుధాకర్, నాగన్న, గంగాధరి ప్రమోద్, సనప రవి, దుగ్గి జగన్, నరసయ్య, నాగరాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

**పోకలగూడెం గ్రామ సమస్యలను వివరించిన కాంగ్రెస్ నాయకులు**

**డ్రైన్ సీసీ రోడ్డు మంజూరు చేయాలని వినతి**

**సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే**



**చండ్రుగొండ, సూర్య (మేయర్ న్యూస్) -** మండలపరిధిలోని పోకలగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సోమవారం అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణను ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు పోకలగూడెం పంచాయతీ లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. ప్రధానంగా గ్రామంలో సైడ్ డ్రైన్ బోడ శంకర్ ఇంటి నుండి పోకలగూడెం బస్ స్టాండ్ వరకు డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని అలాగే బస్టాండ్ నుండి బాల్యతండా వరకు ఆర్ అండ్ బి రోడ్, గ్రామంలో సిసి రోడ్స్ నిర్మాణం చేపట్టాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఆర్ అండ్ బి డిఈ, పిఆర్ ఏఈని క్యాంప్ ఆఫీస్‌కి పిలిపించి శాంక్షన్ ఆర్డర్స్ ఇవ్వాలని కోరారు.ఈ పనులను అతి త్వరలో ప్రారంభం చేస్తామని అలాగే పంచాయతీ భవనం నిర్మాణం కు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ గుగులోత్ బాబు, మాజీ సర్పంచ్ గ్రామ శాఖ అధ్యక్షులు యాసం కాశీ విశ్వనాథ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గాదె రామకృష్ణ, సాధుల మధు, తదితరులు ఉన్నారు.

# ఎంపీ కాలనీలో డ్రైనేజీ, సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలి

**స్థానిక సమస్యలపై సిపిఎం సర్వే..**



**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్ ) -** భద్రాచలం పట్టణం ఎంపి కాలనీ చివరి లైన్ లో సీసీ రోడ్డు డ్రైను నిర్మించాలని సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి డిమాండ్ చేశారు.సిపిఎం 19వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో ఎంపీ కాలనీలో సమస్యలపై అధ్యయనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా 19 వ వార్డు కన్వీనర్ డి. సీతాలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఎంపీ కాలనీ శివారు లైనులో సైడ్ డ్రైన్ లేకపోవడంతో మురుగునీరు రోడ్లపైకి చేరి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అనేకసార్లు గ్రామపంచాయతీ అధికారులకు దరఖాస్తులు చేసుకున్నప్పటికీ డ్రైనేజి లు నిర్మాణం చేయడం లేదని అన్నారు. గ్రామ సభలో సైతం దరఖాస్తులు చేసుకున్నప్పటికీ ఆ దరఖాస్తులు బుట్ట దాకలవుతున్నాయని ప్రజలు సిపిఎం బృందం ముందు వాపోయారు. గ్రామపంచాయతీ నిధుల నుండి ఎంపీ కాలనీలో సైడ్ డ్రైనేజీ, సిసి రోడ్లకు నిర్మాణానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు కోరాడ శ్రీనివాస్, శాఖ కార్యదర్శి డి.రామకృష్ణ, సభ్యులు సత్య స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్‌లో ఫోన్ పే వినియోగాన్ని కల్పించాలి

**గ్రీవెన్స్ డేలో ఫిర్యాదు చేసిన కర్నె రవి.**



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్) -** మండలంలోని తిర్లాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని జిసిసి పెట్రోల్ బంక్‌లో ఫోన్ పే లేకపోవడంతో టూ వీలర్, దూర ప్రయాణాలు చేసే ఇతర వాహనదారులు అనేక ఇబ్బంది పడుతున్నారని సామాజిక కార్యకర్త లాయర్ కర్నె రవి సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం జరిగే గ్రీవెన్స్ లో వినతి పత్రాన్ని అందజేసారు. డీజిల్, పెట్రోల్ కోసం వచ్చిన వాహనదారులు ఫోన్ పే సౌకర్యం ఎందుకు లేదని అడిగితే, పొంతన లేని సమాదానం చెప్తున్నారని అన్నారు. ఈ విషయమై అధికారులు వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్న పెట్రోల్ బంకు నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, తక్షణమే ఫోన్ పే ,గూగుల్ పే లాంటి సదుపాయాలు కల్పించాలి అని ట్రైబల్ వెల్ఫేర్ జిసిసి అధికారిని ఆదేశించారు.అదే విధంగా డిఎస్ఓ పెట్రోల్ బంక్ మేనేజర్‌కి మెమో జారీ చేశారు. మళ్ళీ ఇలాంటి సమస్యలు పునరావృతం అవకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలియజేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు 6 గ్యారెంటీలు ఏమయ్యాయి?

**వెంగళరావు ప్రాజెక్టు అలుగు టెండర్ల విషయంలో అవినీతి జరిగింది**

**అర్హత కలిగిన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలి**






**చండ్రుగొండ, సూర్య (మేయర్ న్యూస్) -** కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నించారు. చండ్రుగొండ మండలంలో ఆయన సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంగళరావు ప్రాజెక్టు అలుగు టెండర్ విషయంలో భారీ అవినీతి జరిగిందని ఈ ప్రాజెక్టు కింద భూములు కోల్పోయింది జిల్లా రైతులయితే ప్రాజెక్టు నీళ్ల పారేది పక్క జిల్లా రైతులక అని మండిపడ్డారు. అదే విధంగా జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్న అధికారులు ఎందుకు చర్యలు చేపట్టడం లేదన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతివారికి ఇంద్రమ్మ ఇల్లు రేషన్ కార్డు పెన్షన్ మంజూరు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో చండ్రుగొండ మండల అధ్యక్షులు నల్లమోతు రఘుపతిరావు, జిల్లా కౌన్సిల్ మెంబర్ గుగులోతు రాజేష్, జిల్లా నాయకులు భోగి కృష్ణ, ప్రధాన కార్యదర్శులు భూక్య రాంపండు, గుగులోతు రాంబాబు, అన్నపరెడ్డిపల్లి మండల అధ్యక్షులు జుబ్బూరి రమేష్, గూగుల్ జ్యోతి నాయక్, కుక్కడపు రామారావు, రసపుత్ర వందనము, పెద్దిని సతీశ్, ,దేవి, వీరపనేని సతీష్, గంగుల తిరుపతమ్మ, కొప్పుల నరేష్, తేజావత్ బాబు, రాయల వెంకటేష్, తంబల రవి, గూడా ముత్యాల రావు, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం పట్టణ సమస్యలు పరిష్కరించాలి

**బిజెపి రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజా ధర్మా ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం అందజేత..**



**భద్రాచలం ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్)-** పట్టణపరిధిలోని వివిధ కాలనీలలో పేరుకుపోయిన సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజ ధర్మా డిమాండ్ చేశారు. బిజెపి రాష్ట్ర నాయకులు కుంజా ధర్మా ఆధ్వర్యంలో బిజెపి పట్టణ అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, భద్రాచలం మండల కమిటీ తో కలసి పట్టణంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని స్థానిక తహసీల్దార్ దానియల వెంకటేశ్వర్లకు సోమవారం మెమోరాండం అందజేశారు. అనంతరం అయన ఆటలాడుతూ భద్రాచలం పట్టణంలో ఉన్న అశోక్ నగర్ కొత్త కాలనీ, ఏఎంసీ కాలనీ వంటి ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ నిర్మించకపోవడంతో మురుగునీరు వీధుల్లో నిలచి పోయి దుర్వాసన వెద జల్లుతు, దోమలు ఎక్కువై కాలనీవాసులు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, వంటి జ్వరాలతో ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారని, గ్రామపంచాయతీ అధికారుల నిర్లక్ష్యం తోనే ప్రజలు ఇటువంటి వ్యాధులకు గురవుతున్నారని ఆయన మండిపడ్డారు.ఇంత జరుగుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం చూస్తుంటే ప్రజల పట్ల అధికారులకు ప్రేమ ఎంత ఉందో అర్థం అవుతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు సమస్యలు పై దృష్టి పెట్టాలని కోరారు. అలాగే అశోక్ నగర్ కాలనీలో 33 కేవీ విద్యుత్ లైన్ సమస్య వలన తరచూ విద్యుత్ అంతరాయం జరుగుతోందని, విద్యార్థులు, వృద్ధులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ క్రమంలో పలు కాలనీల్లో రోడ్ల మరమ్మత్తులు జరగక దుర్భర పరిస్థితులు నెలకొన్నాయని, ఆ శుభ్రత లోపం కారణంగా వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని దీనికి సంబంధిత అధికారులే కారణమని దుయ్యబట్టారు. సమస్యలు పరిష్కరించకపోతే ప్రజా ఆగ్రహానికి అధికారులు గురి కాక తప్పదన్నారు. గ్రామ పంచాయితీ అధికారులు నిర్లక్ష్యం కారణమే కాలనీలో ఆ శుభ్రత ఏర్పడుతుందని, ప్రజలు డెంగు మలేరియా వంటి జ్వరాలతో ఆసుపత్రుల పాలవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఉద్యమం ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో భద్రాచలంలో పేదలకు 7,వేల డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు చేసిందని చెప్పుకొనే కాంగ్రెస్ నాయకుల మాటలు పేద ప్రజలు నమ్మడం లేదని కొట్టిపడేశారు.పేదవాడి సొంత ఇంటి కల నెరవేరుస్తామని భరోసా కల్పించిన కాంగ్రెస్, పేద వా డి సొంత ఇంటి కల కలగానే మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకులు పట్టణంలో ఎన్ని ఇండ్లు నిర్మించారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు..కనీసం 300 ఇండ్లు కూ డ నిర్మించలేకపోయి రేవంత్ రెడ్డి సర్కార్ చేతులెత్తేసిందని అయన విమర్శించారు. అవినీతి పాలనతో కాంగ్రెస్ ఊరుకుపోయి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని నిజమేత్తారు. గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల్లో క్షేత్ర స్థాయిలో యే ఒక్క హామీ గాని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు గాని ప్రజలకు చేరువ గా లేదని, కాంగ్రెస్ సర్కార్ పాలన గుర్తించిన ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై తిరుగుబాటు కు సిద్ధంగా ఉన్నారని ఆయన మండిపడ్డారు.అబద్ధపు మాటలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో పూర్తిగా విశ్వాసం కోల్పోయిందని, ఇక కాంగ్రెస్ మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఆయన ఆరోపించారు.అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి కాలనీలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తాం సమస్యలు పరిష్కరించే అంతవరకు ఉద్యమ ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు సిహెచ్ వెంకన్న, పేరం ఉపేందర్, సీనియర్ నాయకులు ములిశెట్టి రాంమోహన్ రావు, ఆవుల సుబ్బారావు, వనమావెంకన్న దేవరపల్లి వెంకటేశ్వర్లు, అల్లాడ సుబ్బారావు, ముత్యాల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# డీలర్లకు రేషన్ కమిషన్ విడుదల చేయాలి

**తాసిల్దార్‌కి వినతి పత్రం అందజేసిన మండల రేషన్ డీలర్లు**

**అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) -** మండల పరిధిలో ఉన్నటువంటి రేషన్ డీలర్లకు గత ఐదు నెలలుగా ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి, ఆగస్టు వరకు రేషన్ బియ్యం సరఫరా చేసామని, మండలంలో ఉన్నటువంటి డీలర్లు కమిషన్‌లో పోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని, కమిషన్ అందజేయాలని సోమవారం తహసిల్దార్ మణి ధర్ కిమండల రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో వినత పత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 17200 మంది రేషన్ డీలర్లో ఉన్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి వెంటనే రేషన్ కమిషన్ విడుదల చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.



# కెసిఆర్ పాలన స్వర్ణ యుగం





### యూరియా కొరతపై కథం తొక్కిన బిఆర్ఎస్

### ఇల్లందు ఏడిఏ కార్యాలయం ఎదుట మహా ధర్నా

### యూరియా కొరతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే కారణం

### ఎమ్మెల్యే మొద్దు నిద్ర వీడి యూరియా కోసం కృషి చేయాలి

### మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, తెలంగాణ సాధన నాయకులు దిండిగల రాజేందర్

**ఇల్లందు ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్) –** రైతులకు యూరియా కొరత పై టిఆర్ఎస్ జిల్లా పార్టీ పిలుపు మేరకు స్థానిక ఏడిఏ కార్యాలయం ఎదుట సోమవారం మహా ధర్నా నిర్వహించారు. తొలత జగదంబ సెంటర్లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నుండి బైక్ ర్యాలీ నిర్వహించి గోవింద్ సెంటర్ వ్యవసాయ శాఖ కార్యాలయ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఇల్లందు మండల అధ్యక్షులు శీలం రమేష్ అధ్యక్షత వహించగా పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ హరిప్రియ నాయక్ ఉమ్మడి ఖమ్మం జిల్లా భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ మాట్లాడుతూ యూరియా కొరతపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం ముందుచూపు లేదని, గత కెసిఆర్ పాలనలో ముందుగానే 25 లక్షల టన్నుల యూరియా ను తెప్పించి రైతులకు కొరత లేకుండా చేశారని తెలిపారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అబద్ధపు హామీలను నమ్మి తెలంగాణను స్వర్ణ యుగం లా తయారుచేసిన కెసిఆర్ పాలనను వదులుకున్నామని, ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న యూరియా కొరతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే కారణమన్నారు. 2004 వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఇదేవిధంగా యూరియా కొరత ఉండేదని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ ఆనవాయితీని కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రతిరోజు యూరియా కోసం మహిళలు, వృద్ధులు, పిల్లలు లైన్లో నిలబడడం ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. యూరియా పంపిణీ విషయంలో కౌలు రైతులకు పూర్తిగా అన్యాయం చేశారని, కౌలు రైతుల దగ్గర పట్టాదారు పాసు పుస్తకం ఎక్కడ ఉంటుందని మరి వారికి యూరియా ఎలా లభిస్తుందని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చేముందు కౌలు రైతులకు రూ.12 వేల సహాయాన్ని అందిస్తానన్న ప్రభుత్వం కనీసం రెండు బస్తాల యూరియాని కూడా అందించలేని దౌర్భాగ్యస్థితిలో ఉందని ఎద్దేవా చేశారు. స్థానిక ఎమ్మెల్యే మొద్దు నిద్రలో ఉండి నియోజకవర్గంలో ఉన్న యూరియా కొరతను పరిష్కరించడంలో విఫలమైపోయారని ఆమె విమర్శించారు. కాబట్టి తక్షణమే ఎరువుల కొరత నియంత్రణ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. అనంతరం ఇల్లందు వ్యవసాయ అధికారికి వారు వినతి పత్రాన్ని అందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు సిలివేరి సత్యనారాయణ, దేవిలాల్, ఎర్రబెల్లి కృష్ణయ్య, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు జాఫర్ హుస్సేన్, నాయకులు కృష్ణ ప్రసాద్, నబి, పరుచూరి, మహిళా సంఘం నాయకులు ధనలక్ష్మి, రేణుక, సోషల్ మీడియా నాయకులు గిన్నారపు రాజేష్, హరి ప్రసాద్ యాదవ్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ అజ్మీర బావ్ సింగ్, మాజీ కౌన్సిలర్లు సుజాత, కటకం పద్మావతి, నాయకులు దేరంగుల పోశం, కాటం నాగరాజు, సన రాజేష్, పాలడుగు రాజశేఖర్, కావేటి రమేష్, బజారు సత్యనారాయణ, హరికృష్ణ యాదవ్, రామ్ లాల్ పాసి, వడ్లూరి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# సూరీమేని జనార్ధన్ అకాల మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా





**కొత్తగూడెంఅర్బన్,సూర్య(మేయర్ న్యూస్)–** కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామవరం 19వ డివిజన్లోని ఉన్నం దాస్ గడ్డ శాఖ వన్ కార్యదర్శి సూరీమేని జనార్ధన్ అకాల మరణం సిపి ఐ పార్టీకి తీరనిలోటని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా అన్నారు. బ్రెయిన్ డెడ్ తో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వనందాస్ గడ్డ శాఖా కార్యదర్శి, ఆటో వర్కర్స్ యూనియన్ పట్టణ నాయకులు సూరీమేని జనార్ధన్ మరణ వార్త తెలుసుకున్న సాబీర్ పాషా ఆయన పార్థివదేహాన్ని సందర్శించి పార్టీ జెండా కప్పి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఉన్నందాస్ గడ్డ ప్రాంతం అలాగే సిపిఐ పార్టీకి ఆయన మరణం తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి ఆకర్షిత రాజకీయాల్లో తాను నమ్మిన పార్టీ సిద్ధాంతం కోసం, ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా ఈ ప్రాంత సిపిఐ నిర్మాణం కోసం ఆయన తుది శ్వాస వరకు సిపిఐ పార్టీ లో ఉండి మరణించారని అన్నారు. ఆయన మరణం పట్ల సంతాపాన్ని వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందని వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య ,జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు , బుక్య శ్రీనివాస్ మునిగడప పద్మ, రామవరం బ్రాంచ్ కార్యదర్శి మరి గోపి, నాయకులు తుముల శ్రీనివాస్, మండల రాజు, గుత్తుల శ్రీనివాస్, కమల్ సీనియర్ నాయకులు గంటాడు కోటేశ్వరరావు, బయన్న ఈశ్వరయ్య, అజ్మత్ పాషా, ఉన్నందాస్ గడ్డ శాఖ టు కార్యదర్శి ఎస్కె జలీల్, నాయకులు తోగరు నరేంద్ర కుమార్, బానోతు చందర్, గుగులోతు శంకర్ ఏవైఎఫ్ జిల్లా నాయకులు ఖయ్యూం బానోత్ శ్రీనివాస్, దాట్ల శ్రావణ్ మహిళా నాయకురాలు మునిగడప పద్మ, కరిష్మా రత్నకుమారి, మహబూబి,షాహిన్, విజయలక్ష్మి ,భాగ్య, మార్తమ్మ ,కైసర్ తదితరులు ఉన్నారు.

# కాలేజీకి నామా వెంకటేశ్వరరావ మృతదేహం దానం

**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) –** వామపక్ష భావాలు కలిగిన సామాజిక కార్యకర్త నామా వెంకటేశ్వరరావు తన మృతదేహాన్ని కొత్తగూడెం మెడికల్ కాలేజీకి దానం చేశారు. విద్యార్థుల వైద్య అభ్యాసానికి, శరీర నిర్మాణంపై లోతైన అధ్యయనానికి ఇది ఉపయోగపడనుంది. ఈ కార్యక్రమంలో జి.వి.రావు, రాణి పాల్గొన్నారు. దేహదానం ద్వారా సమాజానికి శాశ్వతమైన సేవ చేయవచ్చని, మానవతా విలువలను మరణానంతరం కూడా కొనసాగించవచ్చని వారు పేర్కొన్నారు. వైద్యవిద్య అభివృద్ధికి దేహదానం ఎంతో అవసరమని వైద్యవర్గాలు అభిప్రాయపడ్డాయి. నామా వెంకటేశ్వరరావు నిర్ణయం యువ వైద్యులకు ఆదర్శంగా నిలుస్తుందని భావిస్తున్నారు.



# విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం అధికారుల ఆధ్వర్యంలో పొలం బాట



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )–** మండల రైతుల విద్యుత్ సమస్యల పరిష్కార దిశగా విద్యుత్ అధికారులు చేపట్టిన పొలం బాట కార్యక్రమం మండల పరిధిలోని ముష్టిబండ గ్రామంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యుత్ లో వోల్టేజ్, వ్యవసాయ విద్యుత్ సమస్యలు గ్రామ రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలోనే విద్యుత్ ప్రమాదాలపై రైతులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ దిశలోనే వినాయక చవితి సందర్భంగా నిర్వహించనున్న గణేష్ మండపాల వద్ద తీసుకోవలసిన విద్యుత్ జాగ్రత్తలను తెలిపారు. విద్యుత్ అధికారులు చేపట్టిన పొలం బాట కార్యక్రమానికి అధిక సంఖ్యలో రైతులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విద్యుత్ అధికారులను రైతులు అభినందించారు. ఈ కార్యక్రమంలో డి ఈ టి శ్రీనివాసరావు, ఏడిఏ వెంకటరత్నం, ఏ ఈ సాయికిరణ్, సబ్ ఇంజనీర్ వెంకట్, ఎస్ ఎల్ ఐ వెంకటేశ్వరరావు, ఏ ఎల్ ఎం శ్రీను, చిన్నా, మండల కాంగ్రెస్ నాయకులు రావు గంగాధరరావు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# కంపెనీస్థాయి క్రీడలను ఘనంగా నిర్వహించాలి

### డీజీఎం అజ్మీరా తుకారాం



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) –** సింగరేణి ఇల్లందు ఏరియా జియం కృష్ణయ్య ఆదేశాల మేరకు వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఇల్లందు ఏరియా వారి ఆధ్వర్యంలో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ సంబంధించి కోఆర్డినేటర్, జనరల్ కెప్టెన్ నియామకం కోసం గుర్తింపుసంఘం బ్రాంచ్ సెక్రటరీ ఏఐటియుసి నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ జే.వెంకటేశ్వర్లు తో డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీఎం మాట్లాడుతూ ఇల్లందు ఏరియా క్రీడాకారులందరినీ సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తిలోనే కాకుండా ఉద్యోగుల ఒత్తిడిని దృష్టిలో ఉంచుకొని వారిలో మానసిక ఉల్లాసం పెంపొందించేందుకు సింగరేణి సంస్థ క్రీడలను ప్రోత్సహిస్తుందని తెలిపారు. కంపెనీ కల్పిస్తున్న అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకొని క్రీడలలో సత్తాచాటాలని అలాగే ఇల్లందు ఏరియా క్రీడాకారులు కంపెనీస్థాయి, కోల్ ఇండియా లెవెల్లో రాణించి కంపెనీ పేరుప్రతిష్టలు నిలపాలని, సింగరేణి ప్రతిభ చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాలలో వినాయక మండపాలు సిద్ధం







**అశ్వారావుపేట రూరల్, సూర్య(మేజర్ న్యూస్ ) –** వినాయక చవితిని పురస్కరించుకుని అశ్వారావుపేట మండల పరిధిలోని అన్ని గ్రామాలలో గణనాథుడు (అది దేవుడు ) విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు మండపాలను సిద్ధం చేశారు. గతంలో ఎన్నడూలేని విధంగా భారీ ఎత్తున విగ్రహాలు ఏర్పాటు చేయనున్నారు. గ్రామాలలో ముఖ్యంగా యువత ఏంతో భక్తిశ్రద్ధలతో ఈ ఏకదంతుడు బొజ్జ గణపయ్య విగ్రహాలను అధిక సంఖ్యలో ఏర్పాటు చేస్తున్నారు. పోలీసుల వద్ద అనుమతులను బట్టి తెలుస్తోంది. అశ్వారావుపేట మండలంలోని ఒక్కొక్క గ్రామంలో మూడు నుంచి నాలుగు, ఐదు వినాయక విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలుస్తుంది . అందుకు తగ్గట్టుగా మండపాలను సిద్ధం చేశారు. ఇప్పటికే కొన్ని విగ్రహాలు మండపాలకు చేరగా మరికొన్ని విగ్రహాలు మండపాల్లోనే తయారు చేస్తున్నారు. ఇక మిగిలిన విగ్రహాలు మంగళవారం మండపాలకు చేరుతాయి. యువత చవితి వేడుకలకు సంబంధించి మండపాలవద్ద బిజీ బిజీగా గడుపుతున్నారు.

# యస్.బి.ఐ.టి.లో ప్రాంగణ నియామకాలు






**ఖమ్మం (సూర్య బ్యూరో):**
సాఫ్ట్వేర్ రంగాలే కాకుండా పవర్, ఆటోమేషన్ విభాగాలలో కూడా ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. సోమవారం కళాశాల ఆవరణలో చివరి సంవత్సర ఈ.సి.ఈ.,ఈ.ఈ.ఈ. విభాగాలకు నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ కోర్ బ్రాంచ్ విద్యార్థులు సాఫ్ట్వేర్ రంగాలవైపు చూడకుండా తమ సొంత విభాగాల పై ఆసక్తి చూపించాలని కోరారు. మాతృవిభాగాలపై ఉన్న పట్టు ఇతర విభాగాలపై ఉండదని తెలిపారు. ఎంకోర్ టెక్నాలజీస్ సంస్థలో టెస్టింగ్ ఇంజనీర్ ఉద్యోగాలకు నియామకాలు చెపట్టామని, ఈ.సి.ఈ. విభాగం నుంచి 5గురు ఈ.ఈ.ఈ. విభాగం నుంచి 5గురు విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు శిక్షణ అనంతరం 4 నుంచి 5 లక్షల వార్షిక వేతనం అందుకుంటారని తెలిపారు. గ్రాడుయేట్ ఫ్రెషర్స్ కు ఇప్పుడు ఉన్న డిమాండ్ను అనుసరించి చివరి సంవత్సరం ప్రారంభంలోనే ప్లేస్మెంట్స్ ఆరంభించామని, మరిన్ని ఉద్యోగాలను కల్పించేందుకు తమవంతు కృషి చేస్తామని తెలిపారు. ప్యానల్ ఇంజనీరింగ్, పవర్ సిస్టమ్ ఎనాలసిస్, పవర్ ఆటోమేషన్ ప్రాజెక్టులు కలిగిన ఎంకోర్ టెక్నాలజీస్ తమ కళాశాల విద్యార్థులను ఎంపిక చేయడం



హర్షనీ యమని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా సంస్థ సేవలను వినియోగించుకోవడానికి అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు, తద్వారా విద్యార్థులకు ప్రాజెక్ట్, ఇంటర్న్షిప్ మరియు ఇండస్ట్రీయల్ టూర్లు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంకోర్ టెక్నాలజీస్ సీనియర్ ఎంబడెడ్ ఇంజనీర్ సత్యప్రసన్న కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ పాల్గొన్నారు.

## జిల్లా మైనార్టీ అధికారిగా ముజాహిద్



**సూర్య ప్రతినిధి ఖమ్మం**
జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిగా మహమ్మద్ ముజాహిద్ నియమితులయ్యారు. సోమవారం తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. తరువాత జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు.

## ఫోన్ దొంగల అరెస్టు




**సూర్యప్రతినిది ఖమ్మం**
రైల్ లో ఫోన్ దొంగలను అరెస్ట్ చేసి సోమవారం రిమాండ్ కి పంపిన ఖమ్మం రైల్వే సర్కిల్ లైన్ ఇన్స్పెక్టర్ అంజలి. విజయవాడ వైపు వెళ్తున్న సింహపురి ఎక్స్ప్రెస్ నందు ప్రయాణిస్తున్న ఒక ప్రయాణికురాలు ప్రియాంక ఆర్/ఓ హైదాబాద్ మణికొండ, వారి వద్ద నండి ఐ –ఫోన్ దొంగలించబడినది. అని రైల్వే పోలిస్టేషన్ –డోర్నకల్ నందు కేసు నమోదు అయినది.ఆ కేసులో ఆ అమ్మాయి ఇద్దరు వ్యక్తులను అనుమానించినది. అందులో ఒక వ్యక్తి రాచకొండ పోలీస్ కానిస్టేబుల్ అని తన బావమరిది మేకల నాగసాయి లను అనుమానించింది.

వెంటనే ఖమ్మం రైల్వే సర్కిల్ లైన్ ఇన్స్పెక్టర్ ఎన్.అంజలి ఆధ్వర్యములో డోర్నకల్ సబ్ ఇన్స్పెక్టర్ జే.సురేష్ ఇద్దరు వ్యక్తులను అదుపులో కి తీసుకుని విచారించగ వారు నేరం ఒప్పుకున్నారని తెలిపారు. వారిని రిమాండ్ కి పంపినట్లు రైల్వే పోలీస్ అధికారులు తెలియజేసారు. ఈ సందర్భంగా ఖమ్మం రైల్వే సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఆ నేరస్థులు జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేస్తున్నట్లు విచారణ లో చెప్పారని తెలిపారు.

# 600 ఎకరాల ఆయకట్ట రైతులకు మేలు

**–లోతు వాగు కాలువ పూడికతీత పనులు**

**– ఎమ్మెల్యే రాగమయి, దయానంద లకు ధన్యవాదాలు.**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**
లోతు వాగు చెరువు కాలువ పూడిక తీత పనులు ప్రారంభించారు. సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ చొరవతో లోతువాగు చెరువు కాలువ పూడికతీత పనులకు సోమవారం శుభ ముహూర్తాన శ్రీకారం చుట్టారు. పెనుబల్లి మండలంలోని చౌడవరం, మొండికుంట, మండాలపాడు రైతులు పొలాలకు నీటి ఎద్దడితో దశాబ్దాలుగా ఇబ్బంది పడుతున్నారు. ఇట్టి విషయాన్ని మండాలపాడు, చౌడవరం గ్రామాల స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్,మట్టా దయానంద్ దృష్టికి తీసుకెళ్లి రైతుల సమస్యను వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే కాలువ పూడికతీత పనులను పట్టాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయకట్టు రైతులు సంయుక్తంగా పనులు ప్రారంభించారు. దీని ద్వారా సుమారు 600 ఎకరాలు ఆయకట్టు రైతులకు మేలు మేలు జరుగనున్నదని చౌడవరం, మొండికుంట, మండాలపాడు రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయనంద్,



మట్టా దయానంద్ లకు మండాలపాడు, చౌడవరం గ్రామ పంచాయతీ రైతులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోతురాజు కిషోర్, చౌడవరం, మండాలపాడు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు భోగి హనుమంతరావు, గాయం రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, చౌడవరం, మొండికుంట, మండాలపాడు ఆయకట్టు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి మట్టి ప్రతిమలు ఉచిత పంపిణి

**–లక్ష్య టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో పంపిణి**

**– అతిథులుగా తాసిల్దార్ నారాయణమూర్తి, ఎంపీడీవో అన్నపూర్ణ**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
లక్ష్య టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో వీఎం బంజర్ మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. పర్యావరణానికి హాని చేసే ప్లాస్ట్ ఆఫ్ ప్యారిస్ వ్యతిరేకంగా దాదాపు పది సంవత్సరాల నుండి లక్ష టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ పాలగాని ఈశ్వర్ పది సంవత్సరాల నుండి ప్లాస్ట్ ఆఫ్ పారిస్ కి వ్యతిరేకంగా ఒక ఉద్యమంలో మట్టి విగ్రహాలను ఉపయోగించాలని పర్యావరణాన్ని కాపాడాలని అవగాహన కల్పిస్తూ గణపతి మట్టి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తుంటారు. ప్రతి సంవత్సరంలో ఈ సంవత్సరం కూడా వీఎం బంజర్ రింగ్ సెంటర్లో లక్ష స్కూల్ ప్రిన్సిపల్ పాలగాని ఈశ్వర్, రమాదేవి దంపతులు మట్టి విగ్రహాల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెనుబల్లి మండల తాసిల్దార్ సూర్యనారాయణమూర్తి, ఎంపీడీవో అన్నపూర్ణ పాల్గొని మట్టి గణపతి లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ నారాయణమూర్తి మాట్లాడుతూ పర్యావరణాన్ని హాని కలిగించే ప్లాస్ట్ ఆఫ్ ప్యారిస్ ఉపయోగించకూడదని తెలిపారు. నవరాత్రి ఉత్సవాలకు మట్టి గణపతి లను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని సూచిస్తూ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన లక్ష్య స్కూల్ యాజమాన్యానికి, ప్రిన్సిపల్ పాలగాని ఈశ్వర్ కు ఎంపీడీవో అన్నపూర్ణ అభినందనలు తెలిపారు.



తమ పాఠశాల పిల్లలు తయారుచేసిన మట్టి గణపతు ప్రతిమలను గత 10 సంవత్సరాలుగా పంపిణీ చేస్తున్నామని గణపతులను ప్రోత్సహించి పర్యావరణానికి నష్టం కలిగించే పాస్ట్ ఆఫ్ ప్యారిస్ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్య టాలెంట్ స్కూల్ అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఆదుకోండి

**-లేదంటే డెత్ ఇంజక్షన్ కి అనుమతి ఇవ్వండి**
**-కండర క్షీణత వ్యాధితో బాధపడుతున్న ఖమ్మం పట్టణ వాసి ఆవేదన**
**-16 ఏండ్లుగా మంచానికే పరిమితమై నరకయాతన**

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**





ఆగస్టు 25 ఖమ్మం పట్టణానికి చెందిన నూకం వెంకటేష్ కండర క్షీణత వ్యాధితో బాధపడుతు 16 ఏళ్లుగా మంచానికే పరిమితమైనను. ప్రభుత్వం చేయూత నిచ్చి నన్ను ఆదుకోవాలి. లేదా డెత్ ఇంజక్షన్ కు అనుమతిచ్చి ఈ నరకం నుండి విముక్తి కల్పించాలని ఖమ్మం కి చెందిన బాధితుడు నూకం వెంకటేష్ వేడు కుంటున్నారు. బాధితుడు వెంకటేష్ పాటు అతని భార్య లక్మి తెలిపిన వివరాలు.ఖమ్మం పట్టణంలోని 46 వార్డ్ పరిధి సారదినగర్ చెందిన 40 ఏళ్ల వెంకటేష్ 16 సంవత్సరాలుగా ముస్కులర్ డిస్ట్రోఫి (కండరాల క్షీణత) వ్యాధితో బాధపడుతున్నరు. రోజు రోజు కు కండరాలు క్షిణించి జీవచ్చవంలా మారరు. కదలేక నడవలేక కాళ్లు చేతులు పనిచేయక సరిగా తినడం రాక మాటకే పరిమితమయ్యారు. ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి పడుకునే వరకు ఎవరో ఒకరి సహాయం ఉండాలి సహాయం లేనిదే రోజు గడవదు కనీసం రోజు వారి కార్య క్రమలు అంటె కాలకృత్యాలు తినడం తాగడం పడుకోవడం లేవడం కూడా చేసుకోలేను ఎవరో ఒకరు పడుకో బెటాలి లేపాలి చిమ్మ కుటిన ఏమి చేయలేని పరిస్థితిలో ఉంటున్నాను 16 సంవత్సరాలుగా తాను అనుభవిస్తున్న నరకం నుంచి విముక్తి కలిపించాలని ప్రభుత్వాన్ని వేదుకుంటున్నారు. అన్ని తనైన భార్య) జీవచవలం ఉన్న తన భర్తకి మరియు ఇద్దరు పిల్లలు గవర్నమెంట్ స్కూల్లో చదువుతున్నారు భార్య లక్మీ ఒక్కతే దికు తను పని చేస్తూ బార్తని సదుతూ ఇద్దరు పిల్లల్ని చదివిస్తూ కుటుంబ భారాన్ని మొస్తుంది. కనీసం సరైనా ఇంట్లో అవసరాలను కూడ తీర్చలేక ఇబంది పడుతునరు. (ప్రభుత్వం. దాతలు ఆదుకోవాలి) కేవలం ప్రభుత్వం ఇచ్చే వికలాంగుల పెన్షన్ 4 వేల రూపాయలే తమకు ఆధారమని ఆస్తిపాస్తులు లేని తమకు ప్రభుత్వం చేయూతనిచ్చి ఆదుకోవాలని కోరుకుంటున్నారు. లేదంటే తనకు డెత్ ఇంజక్షన్ ఇచ్చి ఈ నరకం నుంచి విముక్తి కల్పించాలని బాధితుడు వెంకటేష్ వేడుకుంటున్నారు అలాగే పెద్దలు దాతల ఎవరైన ఉంటే ఆర్థికంగా సహాయం చేయాలని కోరుకుంటున్నారు.పూర్తి వివరాలకు 9490395117

# రైతులకు సకాలంలో యూరియా అందించాలి

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ డిమాండ్.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

రాష్ట్రంలో యూరియా కొరతతో రైతుల ఇబ్బంది పడుతున్నారని కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ రైతులకు యూరియా సరఫరా చేయటంలో ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు . రాష్ట్రంలో రైతులకు సరిపడ యూరియా సరఫరా చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయాలని రైతులకు సరిపడా యూరియాను అందించి రైతుల ఆదుకోవాలని కోరుతూ సత్తుపల్లి తాసిల్దార్ కార్యాల యంలో సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా దండు ఆదినారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వల్ల రాష్ట్రంలో యూరియా నిలువలు తగ్గి రైతులకు సరిపడా యూరియా అందడం లేదని కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ జోక్ చేసుకొని రైతులకు సరిపడా యూరియా అందించాలని ఆయన డిమాండ్ చేశారు . యూరియాను సకాలంలో అందించుకుంటే కేంద్ర మంత్రులను గ్యారవ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రైతు సంఘం సత్తుపల్లి డివిజన్ నాయకులు కోలేటి వెంకటేశ్వరావు నిమ్మటూరు రామకృష్ణ తడికమళ్ళ యోబు టౌన్ సహాయ కార్యదర్శి పాలకుర్తి వీరయ్య టౌన్ కమిటీ సభ్యులు రాజశేఖర్ నాగరాజు రామారావు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన సిపిఐ(ఎం) పోరాటం


**-గంధం టవర్స్ వద్ద డ్రైనేజీ నిర్మాణం పనులు ప్రారంభం**



వైరా సూర్య మేజర్ న్యూ స్ :- వైరా మున్సిపాలిటీలో మౌలిక సమస్యలు పరిష్కరించాలని, మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ మే 24, 2025న వైరాలో మెగా జాబ్ మేళా సందర్భంగా వచ్చిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కకు సిపిఐ(ఎం) పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ఆధ్వర్యంలో సిపిఎం బృందం కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా వైరా నుంచి తల్లాడ వైపు వెళ్ళు జాతీయ రహదారి ప్రక్కన డ్రైనేజీ ఏర్పాటు చేయాలని సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లటం జరిగింది. అందులో భాగంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పందించి బ్రాహ్మణపల్లిలో ఉన్న గ్రంథం టవర్స్ నుండి టీఎస్ కాంప్లెక్స్ వరకు డ్రైనేజీను మంజూరు చేయటం జరిగింది. డ్రైనేజీ నిర్మించేందుకు రెండు నెలల క్రితమే 33 లక్షల రూపాయల నిధులు కూడా మంజూరు చేశారు. మంజూరైన నిధులతో పనులు చేపట్టేందుకు అవసరమైన కాంట్రాక్టు ప్రక్రియను పూర్తి చేశారు. కానీ డ్రైనేజీ నిర్మాణం పనులు ప్రారంభించలేదు. నిధులు మంజూరు అయినా డ్రైనేజీ నిర్మాణం పనులు ప్రారంభించకపోవడంతో గంధం టవర్స్ వద్ద జాతీయ రహదారిపై మురుగు నీరు నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లుతూ ప్రజల అనారోగ్యానికి గురి కావడంతో బ్రాహ్మణపల్లి సిపిఐ(ఎం) పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వెంటనే డ్రైనేజీ పనులు ప్రారంభించాలి, మురుగు నీరు తొలగించాలని, ప్రజల ఆరోగ్యం కాపాడాలని ఆగస్టు 19న ఆందోళన చెపట్టినారు. నవతెలంగాణ పత్రికలో "జాతీయ రహదారిపై మురికి కంపుకు మోక్షం ఎప్పుడు..?" కథనం కూడా ప్రచురితమైనది. ఫలితంగా స్పందించిన స్థానిక ఎమ్మెల్యే సోమవారం డ్రైనేజీ నిర్మాణం పనులు ప్రారంభించారని పార్టీ పట్టణ నాయకులు కొంగర సుధాకర్ తెలిపారు. ఈ పోరాటానికి పార్టీ డివిజన్, పట్టణ నాయకత్వం మద్దతు ఇచ్చారని తెలిపారు. పోరాటం ఫలించి డ్రైనేజీ నిర్మాణం పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఈ పోరాటంలో సిపిఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, గ్రామ శాఖ కార్యదర్శి, పట్టణ నాయకులు పైడిపల్లి సాంబశివరావు, యనమద్ది రామకృష్ణ, వేల్పుల రాములు, చావా కళావతి, చిట్టోజు నాగేశ్వరరావు, గుత్తా వాసుదేవరావు, కొంగర నాగేశ్వరరావు, కొంగర విమల తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా సమస్యను తీర్చండి......

**- సిపిఐ నాయకులు కొండపర్తి గోవిందరావు.....**
**-యూరియా కొరత పై తాసిల్దార్ కి వినతి**



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**

కేంద్ర ప్రభుత్వం యూరియా సరఫరా పెంచి రాష్ట్రంలోని కొరతని నివారించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఏఐకేఎస్ చింతకాని మండల కమిటీ ఆధ్వర్యంలో యూరియా కొరతపై తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా కొండపర్తి గోవిందరావు మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభ మవడంతో వర్షాలు కూడా సమృద్ధిగా కురవడంతో రైతులు యూరియా వాడకం విరివిగా పెరిగిందని యూరియా వాడకాన్ని తగ్గించాలని కోరుతూ ప్రధాని మోడీ కేవలం ఒక పత్రిక ప్రకటన విడుదల చేసి రైతులకు అవగాహన కల్పించకుండా రాష్ట్రాలకు కేటాయింపుల్లో 30శాతం తగ్గించి సరఫరా చేయడం వల్లే నేడు ఈ పరిస్థితి ఏర్పడి రైతులు ఆందోళనకు గురవుతన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుల ఆందోళనను దృష్టిలో ఉంచుకుని తక్షణమే యూరియా సరఫరా పెంచాలన్నారు. రామగుండం ఫ్యాక్టరీని తెరిచి ఎరువుల సరఫరా పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. అనంతరం తహసీల్దార్ కరుణాకర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూచిపుడి రవి, గౌరవ అధ్యక్షులు ఏపూరి రవింద్రబాబు, జిల్లా నాయకులు పావులూరి మల్లిఖార్జునరావు, సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, ఏఐకేఎస్ మండల అధ్యక్షుడు దొబ్బల వెంగళరావు, నాయకులు కొండపర్తి బాలాజీ, కన్నెబోయిన నర్సింహారావు, గోగుల ఆది, సింగారపు సత్యనారాయణ, అబ్బూరి మహేష్, మార్గం శ్రీను, కొల్లి రవి మాజీ ఎంపీటీసీ నారపోగు హేమ తదితరులు పాల్గొన్నారు

# రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలి

**- సిపిఐ రైతు సంఘం డిమాండ్**
**- తహసిల్దార్ కి వినతి పత్రం అందజేత.**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

యూరియా కొరత నివారణ చర్యలు చేపట్టి రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐ రైతుసంఘం డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా వరితో పాటు పత్తి, మిరప వంటి మెట్ట పైరులు సాగవుతున్నాయని కానీ రైతాంగానికి యూరియా కొరత తీవ్రంగా వేధిస్తున్నదని తక్షణం యూరియా కొరత తీర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మినేని సుధాకర్ మాట్లాడుతూ యూరియా రైతాంగ అవసరాల కోసం కాకుండా వాణిజ్య ఇతర అవసరాలకువాడుతున్నారని ఆరోపించారు. ప్రైవేట్ వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని విమర్శించారు. తక్షణం మండల రైతులకు సరిపడా యూరియా ను దిగుమతి చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సరియం నాగేశ్వరరావు, సిపిఐ మండల నాయకులు పొదిల భాస్కర్, చిల్లిముంత మధు, పి ఏ సి ఎస్ డైరెక్టర్ పద్దం జోగయ్య, వట్టం శ్రీను, గుంజా వెంకటేశ్వరావు, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ స్వగృహ ఫ్లాట్ కొరకు 2 లక్షలు చెల్లించి పేరు రిజిస్టర్ చేసుకోవాలి...

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-8 టవర్ లలో అసంపూర్తిగా ఉన్న 576 ఫ్లాట్ లను రిజిస్టర్ చేసుకునే ప్రభుత్వ ఉద్యోగులకు కేటాయింపు
-లాటరీ పద్ధతిలో రిజిస్టర్ చేసుకున్న ఉద్యోగులకు ఫ్లాట్ ల కేటాయింపు
-రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ పై సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్




ఖమ్మం (సూర్య బ్యూరో): రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ లో ఫ్లాట్ కొరకు ఆసక్తి గల ఉద్యోగులు ఆగస్టు 30 లోపు 2 లక్షల రూపాయలు చెల్లించి పేరు రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, రాజీవ్ స్వగృహ సీఈ భాస్కర్ రెడ్డి లతో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ పై సోమవారం సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ ప్రాజెక్టు 9 ఎకరాల 22 గుంటలలో నిర్మించిన 8 టవర్లలో అసంపూర్తిగా ఉన్న 576 ఫ్లాట్ లను ప్రభుత్వ ఉద్యోగులకు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో నోటిఫికేషన్ జారీ చేసి సమావేశం నిర్వహించామని, గజం భూమి 1150 రూపాయల ధర నిర్ణయించామని అన్నారు. జలజ టౌన్ షిప్ లో ఉన్న 8 టవర్లు ఉద్యోగులకు లాటరీ పద్ధతిన అందించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. సొంత ఇళ్ళు కావాలని ఆసక్తి ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు ఈ లాటరీలో పాల్గొని తమ కలను నెరవేర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. రివర్ వ్యూ తో టవర్స్ బాగా ఉన్నాయని, ఖమ్మం నగరంలో అభివృద్ధి త్వరగా జరిగే ప్రాంతంలో ఈ టవర్లు ఉన్నాయని తెలిపారు.ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి వల్ల రోడ్డు కనెక్టివిటీ పెరుగుతుందని, మున్నేరు నదిపై రిటైనింగ్ వాల్ నిర్మాణంతో వరద ముంపు ఇకపై ఉండదని అన్నారు. టౌన్ షిప్ వద్ద 60 అడుగుల రోడ్డు, జలజ టౌన్ షిప్ కు అన్ని రకాల అనుమతులు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆసక్తి గలవారు ఫ్లాట్ పొందవచ్చని అన్నారు. రాజీవ్ స్వగృహ సీఈ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ జలజ టౌన్ షిప్ లో 9.22 ఎకరాల విస్తీర్ణంలో 8 టవర్ లలో మొత్తం 576 ఫ్లాట్స్ నిర్మించడం జరిగిందని అన్నారు. చదరపు గజానికి 1150 రూపాయల ధర నిర్ణయించామని అన్నారు. భవన నిర్మాణ నాణ్యతలో ఎటువంటి లోపాలు లేవని అన్నారు. జలజ టౌన్ షిప్ లోని ఫ్లాట్లు ప్రభుత్వ ఉద్యోగులకు విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఆసక్తి గల ఉద్యోగులు ఫ్లాట్ కోసం రెండు లక్షల రూపాయలు చెల్లించి సెప్టెంబర్ 8న జరిగే లాటరీలో పాల్గొన్నాలని అన్నారు. లాటరీ విధానం ద్వారా టౌన్ షిప్ అలాట్ మెంట్ జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ ధర చదరపు గజానికి 1150గా నిర్ణయించిందని, మనం కొనుగోలు చేసి మరో 1100 రూపాయలు






ఖర్చు చేసుకుంటే అన్ని సౌకర్యాలతో ఇంటి నిర్మాణం పూర్తవుతుందని అన్నారు.టిజిఓ జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ టౌన్ షిప్ లో ఫ్లాట్ కొనుగోలు చేయడం వల్ల జీఎస్టీ చెల్లించాల్సిన అవసరం ఉండదని అన్నారు. ఉద్యోగులకు బ్యాంకర్లు రుణాలు అందించేందుకు కూడా సుముఖంగా ఉన్నారని అన్నారు. ఉద్యోగులు ప్రస్తుతం రెండు లక్షల రూపాయలు చెల్లించి బుక్ చేసుకుంటే తర్వాత మనకు బ్యాంకు రుణాలు దొరుకుతాయని అన్నారు. జలజ టౌన్ షిప్ లో ఇప్పటి వరకు 76 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, మిగిలిన ఇండ్ల కోసం ఆసక్తి గలవారు రెండు లక్షల రూపాయలు చెల్లించి రిజిస్టర్ చేసుకోవాలని అన్నారు. టిఎన్జిఓ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ అసోసియేషన్, హౌజింగ్ బిల్డింగ్ సొసైటీలకు ప్రభుత్వ భూములు ఇవ్వవద్దని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల దృష్ట్యా, ఉద్యోగస్తుల సొంత ఇంటి కల నెరవేర్చడం కోసం రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ లో ఉన్న 576 ఫ్లాట్ లను 1150 రూపాయలకు అందించాలని నిర్ణయించామని అన్నారు.మరో 1350 రూపాయలు చదరపు గజానికి చెల్లిస్తే పెండింగ్ నిర్మాణ పనులు పూర్తి చేయడంతో పాటు ఫ్లాట్ అందించడం జరుగుతుందని అన్నారు. 28 లక్షలతో ఒక ఫ్లాట్ మనకు వస్తుందని ఆసక్తి గల ఉద్యోగులు త్వరగా తమ పేరు నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి....

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం (సూర్య బ్యూరో): ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా సమాధానం అందించాలని, మన పరిధిలో చేయగలిగిన పనిని వెంటనే పూర్తి చేయాలని, మనం చేయలేని పక్షంలో దానికి గల కారణాలను, నిబంధనలను వివరిస్తూ సమాధానం ఇవ్వాలని సూచించారు. బోనకల్ మండలం చిరునోముల గ్రామానికి చెందిన నిమ్మతోట నాగయ్య తనకు నాగార్జునసాగర్ కాలువ బోనకల్ బ్రాంచ్ పరిధిలో 5 సంవత్సరాలు పనిచేసిన అనుభవం ఉందని, ఔట్ సోర్సింగ్ విధానం ద్వారా లష్కర్ గా నియామకం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఇరిగేషన్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రేషన్ డీలర్లకు ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు కమీషన్ రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, డీలర్లకు కమీషన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కు రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఖమ్మం జిల్లా రైతు సంఘం అధ్యక్షులు దొండపాటి రమేష్ మార్క్ ఫెడ్ ద్వారా





ఖరీఫ్ పెసర పంటను కొనుగోలు చేయుటకు ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఎం మార్క్ ఫెడ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కొణిజెర్ల మండలం తనికెళ్ళ గ్రామానికి చెందిన ప్రజలు తనికెళ్ళ గ్రామం నుంచి బోడ్యా తండా గ్రామానికి వెళ్లే డొంక రహదారి ఆక్రమణకు గురవుతుందని, డొంక రహదారికి ప్రభుత్వం సర్వే చేసి అభివృద్ధి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు రాస్తూ చర్యలు చేపట్టాలని అన్నారు. ఖమ్మం నగరం గాంధీ చౌక్ కు చెందిన రేపాల వెంకటరావు, నూతన రైల్వే 3వ లైన్ కొరకు తన ఇంటి స్థలం 24 గజాలు తీసుకొని 25 లక్షల నష్టపరిహారం చెల్లించారని, లూప్ లైన్ కొరకు మరో 17 చదరపు గజాలు జూలైలో తీసుకున్నారని, దీనికి నష్టపరిహారం 17 లక్షలు తక్షణమే చెల్లించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు రాస్తూ రైల్వే శాఖతో సమన్వయం చేస్తూ త్వరగా నష్టపరిహారం చెల్లించేలా చూడాలని అన్నారు. ఖమ్మం నగరానికి చెందిన యనమండల కృష్ణ బాబు తన కుమారుడు తెలంగాణ సాధన కోసం ఆత్మబలిదానం చేసుకున్నాడని, తన కోడలికి అమరవీరుల కుటుంబానికి అందించే ప్రభుత్వ ఉద్యోగం అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఆర్వో కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# 39 మందికి హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి..

-అభినందించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్




ఖమ్మం (సూర్య బ్యూరో): పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతు ందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. వివిధ పోలీస్ స్టేషన్లలో బాధ్యతలు నిర్వహించి నిరంతరంగా సేవలందించి హెడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగన్నతి పొందిన కానిస్టేబుళ్లను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం పోలీస్ కమిషనర్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి, అభినందనలు తెలియజేశారు.

ఖమ్మం జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న 39 మంది పోలీసు కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కలిపిస్తూ..22 మంది మహబూబాబాద్ జిల్లా,13 మంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఒకరు ఖమ్మం జిల్లాకు, ముగ్గురు ఇతర విభాగాలకు కేటాయించి బదిలీ చేశారు..

# ప్రీ ప్రైమరీ పాఠశాలలో పిల్లలను చేర్పించండి...

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్





**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)-**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ప్రీ ప్రైమరీ పాఠశాలలలో పిల్లలను చేర్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కోరారు. జిల్లాలోని 21 పాఠశాలల్లో ప్రీ ప్రైమరీకి తరగతుల ప్రారంభించడానికి ప్రభుత్వము నుండి అనుమతి వచ్చిన సందర్భంలో కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమన్వయ సమావేశంలో మాట్లాడుతూ ఈ 21 పాఠశాలల పరిధిలోని నాలుగు సంవత్సరాలు నిండిన బాల బాలికలను ప్రీ ప్రైమరీ తరగతులలో జరిపించడానికి మండల విద్యాశాఖ అధికారులు, ఐసిడిఎస్ అధికారులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ పిల్లలకు కావలసిన యూని ఫామ్, పుస్తకాలు, క్రీడా పరికరాలు, అందించనున్నామని, పాఠశాలను రంగులతో ఆకర్షణీయంగా తయారు చేసి పిల్లలను ఆకర్షించాలన్నారు. ఈ పిల్లలకు మధ్యాహ్న భోజనం అదేవిధంగా అల్పాహారం కూడా అందించనున్నామని కలెక్టర్ తెలిపారు. పిల్లలందరికీ ఆరోగ్య పరీక్షలు చేసి వారికి కావలసిన వైద్య సహాయం కూడా అందించడానికి ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. పిల్లలకు కావలసిన అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయడంలో మండల విద్యాశాఖ అధికారులు ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని, ప్రతి పాఠశాలలో కనీసం 20 మంది పిల్లలు ఉండేటట్టుగా ఏర్పాట్లు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 1వ తేదీ నాటికి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తిచేసి పిల్లలను ఒక పండగ వాతావరణం లో పాఠశాలల్లో చేర్పించు కోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి.నాగ లక్ష్మి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలతా లేనినా, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన మండల స్థాయి పాఠశాల క్రీడా పోటీలు

### -ఆటలను ప్రారంభించిన సీఐ శ్రీలక్ష్మి,ఎస్సై రవి





**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) -**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలొ సోమవారం మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలు ప్రాంభమైయ్యాయి.క్రీడా పోటీలను జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి,ఎస్సై బాదావత్ రవి ప్రారంభించారు. మండల శాఖ అధికారి బి జుంకీలాల్,జూలూరుపాడు, పాపకొల్లు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తప్పేట లక్ష్మీ నరసయ్య, ఎస్ కే మీరా సాహెబ్ పాల్గొన్నారు. అనంతరం సిఐ శ్రీలక్ష్మి మాట్లాడుతూ క్రీడలు ఆనందాన్ని, శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయని ,క్రీడా స్ఫూర్తిని పెంపొం దించేందుకు ఆటలు దోహదపడతాయన్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని మానసిక ఉల్లాసంతో పాటు ప్రతి విద్యార్థి చదువులో చురుకుగా ఉండేందుకు సహకరిస్తాయని తెలిపారు.ఎస్సై రవి మాట్లాడుతూ ఆటల వల్ల దేశభక్తి పెంపొందుతుందని,పాఠశాల స్థాయిలొ విద్యార్థుల మధ్య మంచి స్నేహం పరిచయాలు ఏర్పడతాయన్నారు.చదువుతో పాటు ఆటలలొ రాణిచి ఉద్యోగాలు పొందవచ్చని తెలిపారు.మండల విద్యాశాఖ అధికారి జుంకీలాల్ మాట్లాడుతూ మండలంలోని 8 పాఠశాల నుంచి సుమారుగా 400 మంది విద్యార్థిని విద్యార్థులు క్రీడ పోటీల్లో పాల్గొనడం జరిగిందన్నారు. పండగ వాతావరణంలో ఆటల పోటీలను జరుపుకోవడం చాలా సంతోషకరమని తెలిపారు. ఆటల పోటీలకు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు లక్ష్మీనరసయ్య కన్వీనర్ గా వ్యవహరించారు.
పాఠశాలల క్రీడా పోటీలకు పిడిలు అరుణ కుమారి, యుగంధర్, సురేఖ, నాగమణి, సావిత్రి, కనకమ్మ, నాగేశ్వరరావు న్యాయ నిర్ణయితలుగా వ్యవహరిం చారు.ఈ కార్యక్రమంలొ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉమా, శాంత కుమారి, గురుమూర్తి, వెంకటేశ్వరావు, వెంకటప్రసాద్, ఉమామహేశ్వరి, లలితా, సునీత, కృష్ణ, శకుంతల, ప్రతాపరెడ్డి, నాగ రమేష్ పాల్గొన్నారు.

# మండల స్థాయి ఆటల పోటీలు..

### -ఎంఈఓ ఉండేటి ఆనంద్ కుమార్




**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్).**
స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యా వనరుల శాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ తెలిపారు.సోమవారం ఆయన మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో మండల వ్యాప్తంగా ఉన్న గురుకులాలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్ లు వ్యాయామ ఉపాధ్యాయులుతో సమావేశం నిర్వహించారు. అన్నపురెడ్డి పల్లి కస్తూర్బా గాంధీ పాఠశాల వ్యయామ ఉపాధ్యాయురాలు చంద్రకళ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఈనెల 29, 30వ తేదీల్లో మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రాంగణంలో మండల స్థాయి ఆటల పోటీలు ఏర్పాటు చేశామని, మండల వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డిపల్లి- ఎర్రగుంట- రాజాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంగోత్ వెంకటేశ్వర్లు, శంకర మహదేవన్, చల్లా భాస్కరరావు, సాంఘిక సంక్షేమ- గిరిజన గురుకులం ప్రిన్సిపాల్ లు బాలరాజు, చైతన్య, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, వెంకటమ్మ, జనపయ్య, శ్రీదేవి, మండల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ ఎస్ కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### -అదనపు కలెక్టర్ వేణుగోపాల్



**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)-**
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరతపై సిపిఐ, ఏ కె ఎస్ ధర్నా



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం రూరల్ రైతులకు యూరియా కొరతను నివారించి, సరిపడా యూరియాను సరఫరా చేయాలని సిపిఐ, ఏఐకేఎస్ ఆధ్వర్యంలో రెవిన్యూ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. దీనిని సిపిఐ రాష్ట్ర పార్టీ, రైతు సంఘం ఇచ్చిన పిలుపుమేరకు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వాలు తక్షణమే ఈ సమస్యను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ పిల్లి రాంప్రసాద్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజ్మీరా రామ్మూర్తి, జిల్లా సమితి సభ్యులు ఎడ్లపల్లి శంకరయ్య, వెంపటి సురేందర్, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, ఏఐకేఎస్ మండల అధ్యక్ష-కార్యదర్శులు మామిడి సుదర్శన్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, నాయకులు దండి రంగారావు బూరా నాగేశ్వరరావు బత్తిని సీతారాములు బట్ట బాబు బండి వెంకటేశ్వర్లు దనమూర్తి మహేష్ జగన్ తద్దే రామకృష్ణ , లగిశెట్టి రమేష్ , బియ్యాల రాజు, ధరావత్ కృష్ణ , మేళ్లచెరువు రవి, పానమాకుల కృపాకర్, ఏవైఎఫ్ నాయకులు మిరియాల నరుణ్ తేజ్, ధనియాకుల మహేష్ ,ఏఎస్ఎఫ్ మండల కార్యదర్శి బూర మనోజ్, సిపిఐ సోషల్ మీడియా ఇన్చార్జ్ రెబ్బగొండ్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లకు కమిషన్ వెంటనే చెల్లించాలి..!

### -భూక్య కుమార్ రేషన్ డీలర్ సంఘం అధ్యక్షులు కామేపల్లి

### - తహసిల్దార్ కు వినతిపత్రం అందజేత



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
గ్రామాల్లో పనిచేస్తున్న రేషన్ డీలర్లకు తక్షణమే కమిషన్ అందజేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి బానోత్ నరసింహా నాయక్ విజ్ఞప్తి చేశారు. సోమవారం మండల తాహసిల్దార్ ఆఫీస్ ముందు రేషన్ డీలర్లు నిరసన వ్యక్తం చేశారు.అనంతరం తహసిల్దార్ సుధాకర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నరసింహా నాయక్ మాట్లాడుతూ గత ఈ 5 నెలల నుండి రేషన్ డీలర్లకు ఇవ్వాల్సిన కమిషన్ తక్షణమే చెల్లించాలని రేషన్ డీలర్ల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బి కుమార్ కే రవి మండల నాయకులు బి శంకర్,ఎం మంగీలాల్, రాంబాయి ఎం వినయ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఏజెంట్లుగా పనిచేస్తున్న చింతకాని పోలీసులు......

**-సిపిఎం మండల కార్యదర్శి సురేష్ పంట నష్టానికి బాధ్యులెవరు....**
**-బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే చింతకాని పోలీస్ స్టేషన్ ను ముట్టడిస్తాం**
**-తర్వాత జరిగే పరిణామాలకు పోలీసులుదే బాధ్యత**
**-సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు**

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**

సిపిఎం బోనకల్లు మండల కార్యదర్శి కిలారు సురేష్ పంట ధ్వంసం చింతకాని పోలీసుల వైఫల్యం వల్లే జరిగిందని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఘాటు గా విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు చెప్పినట్లు పోలీసులు పని చేస్తారా, చట్ట ప్రకారం పని చేస్తారా, పోలీసులు తెలుసుకోవాలని, పంట నష్టం ధ్వంసం చేసిన వారిపై రెండు రోజులలో చర్యలు తీసుకోకపోతే, పోలీస్ స్టేషన్ ను ముట్టడిస్తామని, ఆ తర్వాత జరిగే పరిణామాలకు పోలీసులే బాధ్యత వహించవలసి ఉంటుందని నున్నా నాగేశ్వరరావు పోలీసులను హెచ్చరించారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బోనకల్ మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన నంజాల నాగేశ్వరరావు వద్ద 2016లో సిపిఎం మండల కార్యదర్శి అదే గ్రామానికి చెందిన కిలారు సురేష్ రూ. 18.50 లక్షలకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఆ వెంటనే రూ. 14.50 లక్షలు నాగేశ్వరరావుకి సురేష్ చెల్లించారని తెలిపారు. అదే రోజు పొలం స్వాధీన అగ్రిమెంట్ ప్రకారం భూమిని సురేష్ కి నాగేశ్వరరావు స్వాధీనం చేసినట్లు తెలిపారు. అనుకున్న ప్రకారం సురేష్ మిగిలిన డబ్బులు చెల్లించుతానని నాగేశ్వరరావుకు ఎన్నిసార్లు కబురు చేసిన రాలేదన్నారు. నాగేశ్వరరావు రాకపోవడంతో జిల్లా కోర్టుకు సురేష్ వెళ్లినట్లు తెలిపారు. కోర్టు సురేష్ కు అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు. నాగేశ్వరరావుకి చెల్లించవలసిన మిగిలిన నగదును కోర్టులో జమ చేయాలని సురేష్ న ఆదేశించింది అని తెలిపారు. దీంతో సురేష్ కోర్టు ఆదేశాల మేరకు మిగిలిన నగదును కోర్టులో జమ చేశారని తెలిపారు. నాగేశ్వరరావుని వెంటనే సురేష్ కు రిజిస్ట్రేషన్ చేయమని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. అయినా నాగేశ్వరరావు రిజిస్ట్రేషన్ చేయకుండా కాలయాపన చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో జూన్ 15వ తేదీన సురేష్ సాగుచేసిన పత్తి పంట ను నాగేశ్వరరావు ధ్వంసం చేసినట్లు తెలిపారు. అదే రోజు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు. కానీ పోలీసులు నిందితులను అరెస్టు చేయలేదన్నారు. ఇది ఇలా ఉండగానే ఈనెల 23వ తేదీన పెసర పంటను, వరిని నాగేశ్వరరావు అర్ధరాత్రి సమయంలో పూర్తిగా ధ్వంసం చేశాడని తెలిపారు. దీంతో సురేష్ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయినా పోలీసులు స్పందించలేదన్నారు. మొదటిసారి నాగేశ్వరరావు పై పోలీసులు చర్య తీసుకొని ఉండి ఉంటే రెండవసారి పంట ధ్వంసం చేసేవాడు కాదని తెలిపారు. దీనికి కారణం పోలీసుల వైఫల్యమేనని ఆయన ఆరోపించారు. నిందితులను ఎందుకు అరెస్టు చేయడం లేదని పోలీసులను ప్రశ్నిస్తే అధికార పార్టీ నాయకులనుంచి ఒత్తిడి వస్తుందని చెప్పటం చట్ట విరుద్ధమన్నారు. చట్టాన్ని అమలు చేయటానికి పోలీసులు ఉన్నారా, అధికార పార్టీ నాయకులు చెప్పినట్లు చేయటానికి పోలీసుల ఉన్నారా అని ఆయన ప్రశ్నించారు. అధికార పార్టీ నాయకులు చెప్పినట్లు చేయటానికి పోలీస్ స్టేషన్ ఎందుకు, పోలీసులు ఎందుకు అంటూ ఆయన ప్రశ్నించారు. చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మాజీ సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు ప్రోత్సాహంతోనే నాగేశ్వరరావు పంటను ధ్వంసం చేసినట్టు తెలిపారు. డిప్యూటీ సీఎం, డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని తాను ఎంత చెబితే అంతేనని నీ వెనక నేను ఉంటానని సుబ్బారావు పంట ధ్వంసం చేపించాడని ఆరోపించారు. పంట నష్టం ధ్వంసం చేసే సంస్కృతి కాంగ్రెస్



ప్రభుత్వంలో ప్రారంభమైందని ఇది చాలా ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు. భట్టి విక్రమార్క, మల్లు నందిని ఇటువంటి పనులను ప్రోత్సహిస్తారని తాము భావించడ లేదని, కానీ పదేపదే సుబ్బారావు బట్టి విక్రమార్క, మల్లు నందిని పేర్లను ప్రస్తావిస్తూ గ్రామంలో ఇటువంటి అరాచకాలకు పాల్పడుతున్నారని అన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా న్యాయ విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రెండు రోజులలో పంట ధ్వంసం చేసిన నిందితులను అరెస్టు చేయాలని, లేనియెడల పోలీస్ స్టేషన్ ను వందలాది మందితో ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఆ తర్వాత జరిగే పరిణామాలకు పోలీసులే పూర్తి బాధ్యత వహించవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ సమస్యను వైరా ఏసిపి, వైరా సీఐ కి కూడా వివరించినట్లు తెలిపారు. అయినా వారి నుంచి కూడా సరైన స్పందన లేదన్నారు. ఇటువంటి పరిణామాల ను చొప్పకట్లపాలెం కాంగ్రెస్ నాయకులు ప్రోత్సహించటం, గ్రామాలలో శాంతి భద్రతలకు భంగం కలిగించడమేనని హెచ్చరించారు. ఆర్ఆర్ చట్టం ప్రకారం పంట నష్టం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, జిల్లా సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు మాట్లాడారు. బోనకల్, చింతకాని మండలాల కార్యదర్శులు కిలారు సురేష్, రాచబంటి రాము, బోనకల్, చింతకాని సిపిఎం మండల కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, నన్నక కృష్ణమూర్తి, గడ్డం రమణ తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు గిరిజన ఆశ్రమ పాఠశాలను తరలిస్తే ఆందోళన తప్పదు

**-గిరిజన విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం తగదు, -ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్**
**-ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కి వినతి**

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఆగస్టు 25 :**

గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ను సత్తుపల్లి కి తరలింపు విరమించుకోకపోతే ఆందోళన తప్పదని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు స్థానిక కల్లూరు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కి సోమవారం వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా మడుపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ కల్లూరు డివిజన్ కేంద్రంలోని బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో సుమారుగా వందమంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు విద్యా సంవత్సరం ప్రారంభమైన అప్పటి నుంచి ఆశ్రమ పాఠశాలలో తరచుగా ఇప్పటికి మూడుసార్లు ఫుడ్ పాయిజన్ అవడం బాధాకరమన్నారు విద్యార్థుల పట్ల ఆశ్రమం పాఠశాల వార్డెన్ మరియు ట్రైబల్ వెల్ఫేర్ డిడి పర్యవేక్షణ లోపంతోనే ఇలాంటి ఘటనలు మరలా పునరావతం అవుతున్నాయన్నారు. ఐటీడీఏ పిఓ ఐదు రోజుల క్రితం ఆశ్రమం పాఠశాలను సందర్శించి ఆశ్రమ పాఠశాల మరమ్మత్తుల కోసం సుమారుగా పది లక్షల రూపాయలు మంజూరు చేస్తున్న అని చెప్పి ఇప్పుడు రెండు రోజులు క్రితం ఖమ్మం జిల్లా గిరిజన డిప్యూటీ డైరెక్టర్ కల్లూరు ఆశ్రమ పాఠశాలను సత్తుపల్లికి తరలించాలని ఆదేశాలు ఇచ్చారు గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించకుండా విద్యార్థులు ఫుడ్ పాయిజన్ గల కారణాలను సమీక్షించకుండా డివిజన్ కేంద్రంలోని గిరిజన ఆశ్రం పాఠశాలను సత్తుపల్లి కి




తరలించడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు గిరిజన ఆశ్రమ పాఠశాలను కొనసాగించాలని ఆయన అన్నారు సత్తుపల్లికి తరలించాలని ఆలోచనలను విరమించుకోకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ మీరా ఏఐఎస్ఎఫ్ డివిజన్ సమితి నాయకులు వేము సందేశ్ క్రాంతి తనీష్ ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలు అవంతిక శశికళ నందిని రచిత రేణుక తదితరులు పాల్గొన్నారు.

## మేకల నారాయణ (86) కు నివాళులు అర్పించిన సీపీఎం పార్టీ నేతలు

**కల్లూరు సూర్య న్యూస్ ఆగస్టు 25 :**



మండల పరిధి పెద్ద కోరుకొండి గ్రామానికి చెందిన సీ పి యం పార్టీ సీనియర్ నాయకులు మేకల నారాయణ గత కొంత కాలంగా అనారోగ్యం తో బాధ పడుతూ ఆదివారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న పార్టీ నేతలు కోరుకొండి గ్రామానికి పెద్ద సంఖ్యలో చేరుకొని ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఇతనికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు అనంతరం ఆయన పార్థివ దేహానికి ఎర్రజెండాను కప్పి కడసారిగా ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు జిల్లా సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ తాత భాస్కర్ రావు సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మండల కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు డివిజన్ నాయకులు తన్నీరు కృష్ణార్జునరావు రైతు సంఘం మండల కార్యదర్శి ముదిగొండ అంజయ్య వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దోమతోటి పుల్లయ్య రైతు సంఘం నాయకులు చింతలపూడి పురుషోత్తం వైరా మండల సిపిఎం నాయకులు జాన్ పాపయ్య వెంకటాపురం శాఖా కార్యదర్శి సోమ్మిత్తిని కృష్ణ గ్రామ నాయకులు హుస్సేన్ అబ్బన్న గూడా మంగయ్య మోహనావు నరసింహారావు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అధిక ధరలకు ఎరువులను అమ్మితే కఠిన చర్యలు....

**-అవసరం లేని మందులు రైతులకు అంటగడితే షాపులు సీజ్ చేస్తాం....,-మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర**

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**

చింతకాని మండలంలోని చింతకాని, నాగిలిగొండ, పాతర్లపాడు నాగులవంచ గ్రామాల్లోని ఫెర్టిలైజర్ షాపులను మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర తనిఖీ చేశారు. ఎరువుల స్టాక్ రిజిస్టర్, ఫార్మర్ సేల్ రిజిస్టర్ ,బిల్ బుక్, ఇన్వాయిస్ లను పరిశీలించారు. దుకాణాలలో స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా ప్రతిరోజు అప్డేట్ చేయాలని రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని అన్నారు. రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని జిల్లా నుంచి ఎప్పటికప్పుడు మండల కోటా ను కేటాయిస్తున్నారని రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని అన్నారు. ప్రైవేట్ ఎరువుల డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించవద్దని అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మాలని అధిక ధరలకు అమ్మితే వారిపై చర్యలు తీసుకుంటామని



హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ ధికారి మానస పాల్గొన్నారు.

# దివికేగిన కామ్రేడా నీకు లాల్ సలాం....

**-సుధాకర్ రెడ్డి మృతి కార్మిక కర్షక ఉద్యమాలకు తీరని లోటు....., -జమ్ముల జితేందర్రెడ్డి....**

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**

పేద ప్రజల కోసం నిరంతరం తపించి, కమ్యునిస్టు పార్టీని కుటుంబంగా భావించి అనువులు బాసిన క్రామేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి వామపక్ష కార్మిక కర్షిక ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి అన్నారు. సోమవారం చింతకాని మండల కేంద్రంలో సిపిఐ పార్టీ కార్యలయంలో సుధాకర్రెడ్డి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ కార్మిక కర్షక పీడిత జనావళి కోసం సుధాకర్రెడ్డి త్యాగాలు వెలకట్టలేనివని స్పష్టం చేశారు. విలువలతో కూడిన రాజకీయాలే చేసి విద్యార్థి దశ నుంచే ఉద్యమాల వైపు నడిచి ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, ఏఐవైఎఫ్ జాతియ అధ్యక్షులుగా, రెండు సార్లు నల్గొండ పార్లమెంటు సభ్యులుగా పనిచేసి పోరాటాలు నిర్వహించిన పోరాట యోధుడు సుధాకర్ రెడ్డి అనిఅన్నారు. భారత కమ్యునిస్టు పార్టీ ఉద్యమనిర్మాణంలో కీలకపాత్ర పోషించాడన్నారు. గొప్ప మేధావిని కోల్పోవడం భాధాకరమని ఆయన మరణం చాలా భాదకరమన్నారు. ఈ



సంతావ సభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కొండవర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు వేపూరి రవీంద్రబాబు, పావులూరి మల్లిఖార్జునరావు, కూచివుడి రవి, మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, సహాయ కార్యదర్శులు అబ్బూరి మహేష్, మార్గం శ్రీను, రైతు సంఘం జిల్లా కోశాధికారి దొబ్బల వెంగళరావు, వ్యకాస నాయకులు సింగారపు సత్యనారాయణ, గోగుల ఆది, వేముల జానకిరామయ్య, కొల్లి రవి, మాజీఎంపీటీసీ నారపోగు హేమ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, మాజీమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడువల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**-యూరియా కోసం రైతులు క్యూలు కట్టి నిలుచున్న వారి బాధలు పట్టించుకోరా**

**-రామగుండం ఎరువుల కర్మాగారం మరమ్మతులు ఎందుకు చేపట్టలేదు**

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు**

**- రైతు సంఘం మండల అధ్యక్షుడు పంగా శేషగిరిరావు**

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

రైతులకు సరిపడా యూరియా అందించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు,రైతు సంఘం మధిర మండల అధ్యక్షులు పంగా శేషగిరిరావు ఆరోపించారు.సోమవారం సిపిఐ అనుబంధం తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్) ఆధ్వర్యంలో మధిర తహశిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహశిల్దార్ కార్యాలయ సిబ్బందికి రైతాంగ సమస్యలపై షరతులతో కూడిన మెమోరాండం అందించారు.అనంతరం రైతు సంఘం మండల కార్యదర్శి చావా మురలీకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో బెజవాడ రవి బాబు,పంగ శేషగిరిరావు మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం రైతులకు యూరియాను తగ్గించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.రాష్ట్రంలోని రైతులకు వర్షాలకాలనికి సరిపడి యూరియాను అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.జిల్లాలోని సహకార సంఘ గోదాముల వద్ద తెల్లవారుజాము నుంచే రైతులు క్యూలు కట్టి యూరియా బస్తాల కోసం నిలుచున్న వారి భాధలను పట్టిం చుకునే వారే లేకుండాపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంత జరుగుతున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం జిల్లాలలో యూరియా కొరత లేదు రైతులు అందోళనలు చెందవద్దని ప్రకటనలు చేస్తున్నారన్నారు. అలాగే ప్రైవేటు వ్యాపారులు కూడా ఇదే అదునుగా భావించి ఒక యూరియా బస్తా రూ 310 నుంచి రూ.350 వరకు అమ్మూతూ యూరియాతో పాటు మిగతా ఫర్టిలైజర్లను కొను గోలు చేస్తేనే యూరియాను ఇస్తామని అవసరం లేకున్న ఇతర ఫర్టిలైజర్ మందులను రైతులకు అంటగడుతున్నారని వారిపై వ్యవసాయ శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.గతంలో ప్రతి సహ




కార సంఘ గోదాంలల్లో నిల్వ ఉండే యూరియా బస్తాలు కనిపించడం లేదన్నారు.ప్రభుత్వం రామగుండం ఎరువుల కర్మాగారం నుంచివీలైనంత త్వరగా యూరియా తీసుకునే అంశంపై దృష్టి ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు.సాంకేతిక సమస్యలతో యూరియా ఉత్పత్తి నిలిచిపోయిన ఆర్ ఎఫ్ సి ఎల్ లో మరమ్మతులు పూర్తిచేసి ఉత్పత్తి ప్రారంభిస్తే రైతులకు యూరియా సమస్య వచ్చేది కాదన్నారు.ఇప్పటి కైనా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు స్పందించి సీజన్‌కు సరిపడా యూరియాను అందించాలని లేకుంటే సిపిఐ,రైతు సంఘం అధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులతో అందోళనలు ధర్నాలు చేపడుతామన్నారు.ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంఏ రహీం,సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు,సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు, మంగళగిరి రామాంజనం, చెరుకూరి వెంకటేశ్వంరావు, తలారి రమేష్,కొండూరి నాగేశ్వరరావు,రంగు నాగకృష్ణ,సట్టు అశోక్, పరుచూరి మురళి, గరిడేపల్లి వెంకటేశ్వర్లు,ఊ ట్ల కామేశ్వరరావు,ఎస్ కే కొండ తదితరులు పాల్గొన్నారు.

# విప్పల మడక సొసైటీ గోదాముకు యూరియా దిగుమతి

**వైరాటౌన్(సూర్య న్యూస్):-**



మండల పరిధిలోని విప్పలమడక గ్రామం లో కొత్తగా నిర్మించిన సొసైటీ గోదామునకు సోమవారం పది టన్నుల యూరియా దిగుమతి చేయడం జరిగింది. దిగుమతి చేసిన యూరియా నిల్వలను మండల వ్యవసాయ అధికారి మయాన్ మంజు ఖాన్ పరిశీలించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ విప్పలమడక,లింగన్నపాలెం రైతులకు యూరియా తీసుకునే అవకాశం ఉందని,రైతులు మంగళవారం ఉదయం నుండి రైతులు యూరియా తీసుకోవాలని సూచించారు.యూరియా కొనుగోలు కి వచ్చే రైతులు తమ పట్టాదారు పాస్ బుక్,ఆధార్ కార్డు జీరాక్స్ తీసుకుని రావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైరా ఏడిఏ తుమ్మలపల్లి కరుణశ్రీ,ఏఈవో లు వెంపటి కీర్తి,సపావత్ సైదులు,సొసైటీ సిబ్బంది రైతులు కాట్రేవుల వెంకటేశ్వర్లు,వీరభద్రం, తోటకూర నాగేశ్వర రావు, తోటకూర శివయ్య, అంచురి తిరుపతయ్యా,తదితరులు పాల్గొన్నారు.

# నేడు సిపిఐ(ఎం) వైరా డివిజన్ సమావేశం

**-హాజరుకానున్న పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**వైరా సూర్య మేజర్ న్యూస్ :-**



సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సమావేశం ఆగస్టు 26వ తేదీన ఉదయం 10 గంటలకు వైరా సిపిఎం కార్యాలయం బోడేపూడి భవనంలో జరుగుతుందని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. కమిటీ సభ్యులందరూ సకాలంలో హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న ప్రజా సమస్యలు, స్థానిక సమస్యల పరిష్కారానికి, ఆందోళనలు, పోరాటాలు రూపకల్పన చేస్తామని ఆయన. ప్రకటించారు. స్థానిక ఎన్నికలు వస్తే పోటీకి సిద్ధంగా ఉన్నామని అన్నారు.

# అర్థాకలితో మగ్గుతున్న రేషన్ డీలర్లు.....

**-ఐదు నెలలుగా కమిషన్ కోసం ఎదురుచూపు.....**

**-సమస్యను పరిష్కరించాలంటూ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన రేషన్ డీలర్లు.....**

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**



ప్రభుత్వం నుంచి వచ్చే అతి కొద్ది కమిషన్ తో తమ కుటుంబాలు అర్థాకలితో పసులు ఉంటున్నాయని రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు సంకెళ్ల పాపారావు అన్నారు. గత ఐదు నెలలుగా రేషన్ డీలర్లకు రావలసిన న్యాయపరమైన కమిషన్ రాకపోవడంతో తమ పిల్లల చదువులు కుంటూపడటంతో పాటు కుటుంబ సభ్యుల అనారోగ్య సమస్యలు కూడా పరిష్కరించుకోలేని దినస్థితిలో ఉన్నామని తమ న్యాయమైన డిమాండ్ ను త్వరగా పరిష్కరించాలని తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో పనిచేస్తున్న 17200 మంది డీలర్లు ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా ఏప్రిల్ మే నెలలో రేషన్ బియ్యం పంపిణీ చేశామని తరువాత జూన్ జూలై ఆగస్టు నెలల రేషన్ కూడా నిర్విరామంగా ప్రజలకు అందజేశామని కానీ ఇప్పటివరకు తమకు ఇవ్వవలసిన కమిషన్ తమ ఖాతాలలో జమ కాలేదని అన్నారు. దయచేసి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ బాధ్యతలు స్వీకరణ

**వైరాటౌన్(సూర్య న్యూస్):-**



వైరా మున్సిపాలిటీ కమిషనర్ గా యు.గురులింగం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నల్గొండ జిల్లా నందికొండలో మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్న గురులింగంకు వైరా మున్సిపాలిటీ కమిషనర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ మేరకు వైరా మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ గా ఆయన బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.మున్సిపాలిటీ నన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అనంతరం మున్సిపాలిటీ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 26 ఆగష్టు 2025

# "పత్తి దిగుమతులపై సుంకం ఎత్తివేత - రైతులకు మరణశాసనం

**-అమెరికా ప్రభుత్వం ఁభారత వస్త్ర పరిశ్రమ ఒత్తిడి కి లొంగిన నరేంద్ర మోడీ ప్రభుత్వం**

**-తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**వైరాసూర్య ఆర్సి:ఌ-**

ఏన్కూరు:-ప్రధాని మోడీ ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట పైన జాతీయ జెండాను ఎగురవేసి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తు రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు దృఢ సంకల్పం తో కేంద్ర ప్రభుత్వం ఉందని వాగ్దానం చేసి మూడు రోజులు తిరగకుండానే ఆగస్టు 19 న విదేశీ పత్తి దిగుమతిపై 11 శాతం ఉన్న సుంకం పూర్తి గా తొలిగించి పత్తి రైతులకు మరణశాసనం వ్రాశారు అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.సోమవారం ఏన్కూరు మండలం రాయమాదరం లో గ్రామ రైతు సదస్సులో రాంబాబు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ద్వంద్వ వైఖరితో రైతులకు ద్రోహం చేసింది అన్నారు. 2014లో ఎన్నికల సభల్లో మోడీ మాట్లాడుతూ మేము అధికారంలోకి వచ్చిన వెంటనే డాక్టర్ స్వామినాథన్ సిఫారసుల ప్రకారం అన్ని పంటలకు మద్దతు ధరలు ప్రకటించి చట్టబద్ధత కల్పిస్తామని రైతుల ఆదాయాన్ని పెంచుతామని ఊరువాడ వాగ్దానం చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకుండా ఆ వాగ్దానాలను హామీలను తుంగలో తొక్కారు. ఒకవైపు ఆదాయాలు పెంచుతామని చెబుతూ మరోవైపు దేశీయ రైతులకు నష్టం చేసే విధంగా పత్తి దిగుమతి సుంకాలను ఎత్తివేయటం ఇంత కన్న దుర్మార్గం మరొకటి లేదు అని రాంబాబు అన్నారు.ఆర్థిక మంత్రిత్వశాఖ పత్తి దిగుమతులపై 11 శాతం సుంకాన్ని తక్షణమే రద్దు చేస్తూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ఈరోజు (ఆగస్టు 19 )నుంచి అమల్లోకి వచ్చింది మరియు సెప్టెంబర్ 30 వరకు అమలులో ఉంటుందని ప్రకటించింది.ప్రభుత్వం ప్రకటించినదేమిటంటే "పత్తి దిగుమతులపై సుంకం అలాగే వ్యవసాయ మౌలిక వసతుల అభివృద్ధికి దిగుమతి సుంకాలు ఎత్తివేయడం ప్రజా ప్రయోజనార్థం కోసం సుంకాలను రద్దు చేశామని చెప్పడం వట్టి భూటకం. పత్తి రైతులకు ఇది మరణ శాసనం లాంటిదిని అన్నారు. దిగుమతి సుంకం తొలగించడం వల్ల దేశీయ పత్తి ధరలపై నేరుగా ప్రభావం చూపుతుంది.ఈ నిర్ణయాన్ని అవకాశంగా తీసుకుని మన దేశంలో వస్త్ర పరిశ్రమ అధిపతులు పత్తి దిగుమతి వ్యాపారస్తులు అతి తక్కువ ధరకు విదేశాల నుంచి పత్తిని దిగుమతి చేసుకొని నిలవ పెట్టుకుంటారు. అక్టోబర్ నుండి మన దేశంలో ముఖ్యంగా మన రాష్ట్రంలో పత్తి మార్కెట్ వచ్చే సమయంలో పత్తి వ్యాపారస్తులు సిండికేట్ గా మారీ పత్తి ధరలను తగ్గించి రైతుల కష్టార్జితాన్ని దోచుకుంటారు.దీనివల్ల తీవ్రంగా నష్టపోయేది చిన్న, సన్న కారు కౌలురైతులే. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం వల్ల పత్తి ధరలు ఖచ్చితంగా పడిపోతాయి. దీంతో రైతులు మరింత కష్టాల్లో, అప్పుల్లో మునిగిపోతారు. ఆత్మహత్యలు పెరిగే అవకాశం ఉంది.ఇప్పటికే ఈ పదకొండు సంవత్సరాల మోడీ పాలనలో సుమారు 1,50,000 మంది రైతులు పైగా ఆత్మహత్యలకు చేసుకున్నారు. ఆత్మహత్యల పరంపర కొనసాగుతూనే ఉంది. వాటిని నివారించడానికి ఎటువంటి చర్యలు తీసుకుపోగా ఈ దిగుమతి సుంకాలను రద్దు మరింత సంక్షోభంలోకి రైతాంగం నెట్టవేయ పడతారు. ప్రధాని మోడీ ద్వంద్వ వైఖరితో దేశీయ రైతాంగానికి ద్రోహం చేశారని ఆయన చెప్పిన "అత్యున్నత ప్రాధాన్యత" రైతులకు ఇప్పుడు ఎక్కడ ఉంది ప్రశ్నించారు గత 11 ఏళ్లుగా మోడీ ప్రభుత్వం పత్తి రైతులకు డాక్టర్ స్వామినాథన్ సిఫార్సుల మేరకు(C2+50)%ప్రకారం కనీస మద్దతు ధర ఇవ్వలేదు. వ్యవసాయ ఖర్చుల మరియు ధరల సంఘం 2025 ఖరీఫ్ పంటలకు ప్రకటించిన మద్దతు ధర క్వింటాలు పత్తికి రూ.7710లు మాత్రమే. ఇది C2+50 సూత్రం ప్రకారం రూ.10075లు ఉండాలి.కానీ రూ.2365 తక్కువగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన సంగతి విదితమే. దేశంలో పత్తి పంట పండించే ప్రాంతాలల్లో ఇప్పటికే రైతుల ఆత్మహత్యలు ఎక్కువగా జరుగుతున్నాయి.పండించిన పంటలకు గిట్టుబాటు ధర రాక, సాగు ఖర్చులు తీర్చే మార్గం లేక అప్పుల భారం పెరిగి పత్తి పండించే రైతులు సంక్షోభంలోకి కూరుకుపోయారు. ఈ విషయం కేంద్ర ప్రభుత్వం దృష్టిలో



లేకపోవడం భాదకరం.ఇప్పుడు పత్తిపై దిగుమతి సుంకం రద్దు చేయడం వల్ల లక్షలాది పత్తి రైతు కుటుంబాల జీవనోపాధి మరింత దెబ్బతి ంటుంది. పత్తి వ్యాపారం చేసే దేశీయ, విదేశీయ కార్పొరేటు సంస్థలు లాభపడతాయి.దీంతో భారత వ్యవసాయరంగం కుదేలు అవుతుంది. భారతదేశంలో పత్తి సాగు విస్తీర్ణం సుమారు 120.55 లక్షల హెక్టార్లు, ఇది ప్రపంచంలో మొత్తం పత్తి సాగు విస్తీర్ణంలో సుమారు 36 శాతంగా ఉంటుంది. పత్తి సాగు భూభాగంలో భారత్ ప్రపంచంలోనే అతిపెద్దది. భారతదేశంలో పత్తి సాగులో దాదాపు 67 శాతం వర్షాధారంగా సాగవుతుంది. రాష్ట్రాల వారీగా చూస్తే, మహారాష్ట్రలో పత్తి సాగు అత్యధికంగా ఉంది. తర్వాత గుజరాత్, తెలంగాణ ఉన్నాయి.తెలంగాణ రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ 45నుంచి 50 లక్షల ఎకరాల్లో పత్తి పండిస్తారు. ఈ దిగుమతి సుంకాలు ఎత్తి వేయడం వల్ల మన రాష్ట్రంలో పత్తి రైతులపై తీవ్ర ప్రభావం పడుతుంది. అలాగే పత్తి దిగుమతులపై ఎత్తివేసిన సుంకాలను వెంటనే పునరుద్ధరించాలని తద్వారా దేశీయ పత్తి రైతులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.రైతాంగానికి బిజెపి 2014 మానిఫెస్టోలో చేసిన వాగ్దానం ప్రకారం సమగ్ర ఉత్పత్తి వ్యయానికి 50శాతం అదనంగా (%జ%2o50%) కలిపి క్వింటాలకు రూ.10075లు చొప్పున ప్రకటించి సిసిఐ ద్వారా కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సదస్సులో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి గుండా సత్యనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్లు కోడెం బిక్షం, ముక్తి లక్ష్మణరావు, మన్నేపల్లి రాము, మన్నేపల్లి పద్మా,భూపతి శ్రీనివాసరావు, తెగుళ్ళ నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, ఎస్ కె జాని,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 31న ఖమ్మంలో జరిగే డి.వై.ఎఫ్.ఐ జిల్లా21వమహాసభలను జయప్రదం చేయండి

**- డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ పిలుపు.**

**- డి.వై.ఎఫ్.ఐ జిల్లా మహాసభల జయప్రదానికై వైరాలో పోస్టర్లు,కరపత్రాల ఆవిష్కరణ.**

**వైరా సూర్య మేజర్ న్యూస్ :-**

నిత్యం యువకుల,విద్యార్థుల, ప్రజా సమస్యలపై పోరాడే యువజనోద్య మాల పోరాటాల సారధి డి.వై.ఎఫ్.ఐ ఖమ్మం జిల్లా 21వ మహాసభలు ఆగస్టు 31న మంచికంటి భవన్ ఖమ్మంలో జరుగుతున్నాయని జయప్రదం చేయాలని డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల. రమేష్ పిలుపునిచ్చారు.డి.వై.ఎఫ్.ఐ మహాసభల జయప్రదానికై స్థానిక వైరా పట్టణంలోని బోడేపూడి భవన్ మరియు ప్రభుత్వ జూనియర్ కళా శాలలో కరపత్రాలు,పోస్టర్లను ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ నేడు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగాల అవకాశాలను కల్పించకపోవడం ఫలితంగా యువత అంత ఫెడధోరణులు పడుతుందని చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని వారు అన్నారు.సమాజంలో రోజురోజుకు గంజాయి,





మద్యపానం వాడకం పెరిగిపోయిందని వాటి నిర్మూలనకై యువతను చైతన్యం చేస్తూ డి.వై.ఎఫ్.ఐ నిరంతరం కృషి చేస్తుందని వారు తెలిపారు. జిల్లా మహాసభలలో నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున యువజన ,ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరే కంగా తీర్మానాలు చేసి భవిష్యత్ కార్యా చరణ పోరాటాలకు సిద్ధం అవ్వేందుకు జారుతున్నాయని, ఈ మహాసభలను యువతి,యువకులు ,విద్యార్థులు, ప్రజలు జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డి.వై.ఎఫ్.ఐ నాయకులు అజ్మీరా.సాయి, అఖిల్,లోకేష్,రాజేష్, నిఖిల, సాయిపల్లవి, నేహా తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతులు, మొక్కలు పంపిణీ

**- పంపిణీ చేసిన డీఎఫ్ఓ విక్రమ్ సింగ్**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

పర్యావరణ పరిరక్షణకు ప్రజలకు అవగాహన కల్పిస్తూ అటవీ శాఖ అధికారులు మట్టి గణపతి ని పూజించాలని మట్టి వినాయక ప్రతిమలను పంపిణి చేశారు. పెనుబల్లి మండలం వీఎం బంజర్ అభయంజనేయులు ఆలయం వద్ద సోమవారం మట్టి విగ్రహాలతో పాటు మొక్కలను డిఎఫ్ఓ విక్రమ్ సింగ్ భక్తులకు పంపిణి చేశారు. ప్లాస్ట్ అఫ్ పారిస్ తో విగ్రహాలు పూజించడం, నిమజ్జనంలో నీరు కరిషితమై పర్యావరణానికి ముప్పుగా మారుతుందని పర్యావరణ పరిరక్షణకై గణేష్ నవరాత్రి ఉత్సవాలలో మట్టి గణపతులను పూజించాలి అన్న ఉద్దేశంతో అటవీ శాఖ అధికారులు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డి యఫ్ ఓ విక్రమ్ సింగ్, ఎఫ్డిఓ మంజుల, ఎఫ్ ఆర్ వో ఉమా, డిఆర్వోలు సురేష్, పిచ్చే శ్వరరావు, ఎఫ్ ఎస్ ఓ కాలి, బీట్



ఆఫీసర్లు వీరభద్రం, అరుణ, గంగరాజు, మస్తాన్, లావణ్య, సమత, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 31న ఖమ్మంలో జరిగే డి.వై.ఎఫ్.ఐ జిల్లా 21వ మహాసభలను జయప్రదం చేయండి

- డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ పిలుపు.

- డి.వై.ఎఫ్.ఐ జిల్లా మహాసభల జయప్రదానికై వైరాలో పోస్టర్లు,కరపత్రాల ఆవిష్కరణ.





వైరా సూర్య మేజర్ న్యూస్ :-

నిత్యం యువకుల,విద్యార్థుల, ప్రజా సమస్యలపై పోరాడే యువజనోద్యమాల పోరాటాల సారధి డి.వై.ఎఫ్.ఐ ఖమ్మం జిల్లా 21వ మహాసభలు ఆగస్టు 31న మంచికంటి భవన్ ఖమ్మంలో జరుగుతున్నాయని జయప్రదం చేయాలని డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ పిలుపునిచ్చారు. డి.వై.ఎఫ్.ఐ మహాసభల జయప్రదానికై స్థానిక వైరా పట్టణంలోని బోడేపూడి భవన్ మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కరపత్రాలు,పోస్టర్లను ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగాల అవకాశాలను కల్పించకపోవడం ఫలితంగా యువత అంత ఫెడధోరణులు పడుతుందని చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని వారు అన్నారు.సమాజంలో రోజురోజుకు గంజాయి,మద్యపానం వాడకం పెరిగిపోయిందని వాటి నిర్మూలనకై యువతను చైతన్యం చేస్తూ డి.వై.ఎఫ్.ఐ నిరంతరం కృషి చేస్తుందని వారు తెలిపారు. జిల్లా మహాసభలలో నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున యువజన,ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తీర్మానాలు చేసి భవిష్యత్ కార్యాచరణ పోరాటాలకు సిద్ధం అవ్వేందుకు జారుతున్నాయని, ఈ మహాసభలను యువతి ,యువకులు,విద్యార్థులు ,ప్రజలు జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డి.వై.ఎఫ్.ఐ నాయకులు అజ్మీరా.సాయి, అఖిల్, లోకేష్,రాజేష్,నిఖిల,సాయిపల్లవి, నేహా పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలి....

**-రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం రూరల్‌సీతారామ ప్రాజెక్టును త్వరగా పూర్తిచేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలోని కామంచికల్ గ్రామంలో రైతు సంఘం నాల్గవ రూరల్ మండల మహాసభ రైతు సంఘం నాయకులు తోట పెద్ద వెంకటరెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం పతాకాన్ని రైతు సంఘం సీనియర్ నాయకులు కొప్పుల రామయ్య ఎగరవేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో బొంతు రాంబాబు మాట్లాడుతూ....సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం గోదావరి జలాలను పాలేరులో కలిపి రైతుల జీవితాల్లో వెలుగులు నింపాలని మహాప్రస్థానం పేరుతో జిల్లా అంతటా పాదయాత్ర చేశారని తమ్మినేని పాదయాత్రతో వెలుగులోకి వచ్చిన దుమ్ముగూడెం ప్రాజెక్టు తర్వాత అనేక రూపాంతరాలు చెంది నేడు సీతారామ ప్రాజెక్టుగా నిర్మాణంలోకి వచ్చిందని అటువంటి సీతారామ ప్రాజెక్టును త్వరగా పూర్తిచేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు లక్షల ఎకరాలకు నీరు అందించే సీతారామ ప్రాజెక్టును పూర్తి చేయడంలో ప్రభుత్వాలు విఫలమైయ్యాయని విమర్శించారు.యూరియా సమస్యను పరిష్కరించకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కుంటి సాకులు చెబుతున్నాయని,రైతులను ఇబ్బంది పెట్టిన ప్రభుత్వాలు మనుగడ సాధించినట్లు చరిత్ర లేదన్నారు.సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ మాట్లాడుతూ...భూభారతి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చి రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు



.రెండు లక్షల రుణమాఫీ జిల్లాలో వేల మంది రైతులకు అమలు కాలేదని,జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు ఇప్పటికైనా కళ్ళు తెరిచి రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను వివరించారు. అనంతరం 25 మందితో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శు లుగా తోట పెద్ద వెంకటరెడ్డి,ప్రతాపనేని వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుక న్నారు.ఈ మహాసభలో రైతు సంఘం నాయకులు వరగాని వెంకటయ్య, మందటి కృష్ణారెడ్డి,దొడ్డ వెంకటప్పయ్య,అద్దంకి తిరువ ంలయ్య, ధనియకుల రామయ్య,చామకూరి రవీందర్,మద్ది వెంకటరెడ్డి, దగ్గుబాటి వైకుంఠం,ఊరడి సుదర్శన్ రెడ్డి,ఊరుబండి చంద్రయ్య, ప్రజాసంఘాల నాయకులు నంద్ర ప్రసాద్,పొన్నెకంటి సంగయ్య, నందిగామ కృష్ణ, వడ్లమూడి నాగేశ్వరరావు,ఏటుకూరు ప్రసాద్ రావు, భూక్య నాగేశ్వర రావు,చెరుకూరి రామకృష్ణ,అనంతనేని వీరయ్య,కోటి శ్రీనివాసరావు, పెండ్యాల నాగేశ్వరరావు,పాపిట్ల సత్యనారాయణ,కస్నాల ఆంటోనీ,గుంటి వెంకన్న,కార్తీక్,గోగుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దతండాలో సమస్యలు పరిష్కరించాలి...

**-ఇందిరమ్మ కాలనీలో క్రీడా ప్రాంగణాన్ని అందుబాటులోకి తీసుకురావాలి...సీపీఎం**

**ఏదులాపురం మున్సిపాలిటీ సూర్య మెజర్ న్యూస్ :**
ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దతండా గ్రామంలో నెలకొన్న అనేక సమస్యలను పరిష్కరించాలని సీపీఎం పాలేరు డివిజన్ నాయకులు నందిగామ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పెద్దతండా గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డికి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా నందిగామ కృష్ణ మాట్లాడుతూ...పెద్దతండా పంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో గత ప్రభుత్వం క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయడం జరిగిందని కానీ,అది ఏ ఉద్దేశంతో నిర్మించారో ఆ ఉద్దేశం నెరవేరటం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.క్రీడా ప్రాంగణం అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిందన్నారు.మున్సిపల్ కమిషనర్ క్రీడా ప్రాంగణంపై దృష్టి పెట్టి,క్రీడా ప్రాంగణంలో ఓపెన్ జిమ్,వాకింగ్ ట్రాక్,ఇతరత్రా సౌకర్యాలను సౌకర్యాలను మంజూరు చేయాలని కోరారు.పెద్దతండా పంచాయతీ పరిధిలోని టీచర్స్ కాలనీ,



నాయుడుపేట,జలగం నగర్ కాలనీలో అనేక సమస్యలు తిష్టవేశాయని మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక చొరవ చేసి కాలనీలో డ్రైనేజీలు,పారిశు ద్ధ్యం సమస్యలను పరిష్కరించాలన్నారు. వర్షాకాలం సీజన్ కావున విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని,కమిషనర్ దృష్టి పెట్టి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు.ఇందిరమ్మ కాలనీలో గత ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను,పేదలు ఆర్థిక సమస్యలతో వేరే వారికి అమ్ముకోవడంతో సుమారు 15 సంవత్సరాల క్రితం ఇళ్ళు నిర్మించుకున్న వారికి నేటికీ పట్టాలు,ఇంటి నెంబర్లు రాక తీవ్ర అవస్థలు పడుతున్నారని సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ప్రస్తుతం ఇళ్ళు నిర్మించుకున్న వారికి,ఇంటి నెంబర్లు,ఇంటి పట్టాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పొన్నెకంటి సంగయ్య,ఏటుకూరి ప్రసాదరావు,వడ్లమూడి నాగేశ్వరరావు,బత్తుల గణపతి,మోరబోయిన పుల్లయ్య,కస్తల ఆంటోనీ తదితరులు పాల్గొన్నారు.

# అరాచకాలు సృష్టించే సంస్కృతి కాంగ్రెస్‌కు లేదు

**– జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్**

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
అరాచకాలు సృష్టించే సంస్కృతి కాంగ్రెస్ పార్టీకి గానీ తమ అధినాయకులు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆయన సతీమణి మల్లు నందిని లకు లేదని జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు లు తెలిపారు. సోమవారం స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన పొలం వివాదాన్ని కాంగ్రెస్ పార్టీకి అంటగట్టే ప్రయత్నం చేయడం సిపిఎం నాయకులకు తగదన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న మల్లు భట్టి విక్రమార్క, ఆయన



సతీమణి మల్లు నందిని లపై అసత్య ఆరోపణలు చేయటం తగదన్నారు. గ్రామాల్లో జరిగే చిన్న చిన్న విషయాలకు ఉప ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న భట్టి విక్రమార్క ఆపాదించడం సిపిఎం జిల్లా నాయకులకు తగదని హితవు పలికారు. ఈ సమావేశంలో ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటక రామకోటేశ్వరరావు, బిపి నాయక్, చేబ్రోలు వెంకటేశ్వర్లు, ఎర్రంశెట్టి సుబ్బారావు, భద్రు నాయక్, మరీదు శ్రీనివాసరావు, ఏసు పోగు హేమూన్, మారుపల్లి ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహకారం అందించాలని

**-దెందుకూరు పాఠశాల విద్యార్థులకు బెల్టు, టై, షూస్ పంపిణీ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ**



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రతీ ఒక్కరూ వారి వంతు సహకారం అందించాలని దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ అన్నారు.సోమవారం మండల పరిధి దెందుకూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దాతలు కొమరగిరి శ్రావణ్ కుమార్ లతా దంపతులు స్కూల్ బెల్ట్,టై,షూస్ ను అందించగా, ఐంక రవి,హహల్య దంపతులు స్కూల్ కి జిరాక్స్ ప్రింటర్ ను వితరణ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంత విద్యార్థులలో ఎంతో ప్రతిభ దాగి ఉందని, నేడు ప్రతి పరీక్షల్లో వారు సత్తా చూపిస్తున్నారని గుర్తు చేశారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. శ్యామలరావు మాట్లాడుతూ,ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు,ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ సందర్భంగా దాతలను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ వై.ప్రభాకర్, జిల్లా పరిషత్ ప్రధాన ఉపాధ్యాయులు వంగాలపాటి వెంకటేశ్వరరావు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు విజయశ్రీ,గ్రామ కార్యదర్శి భాస్కర్,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పుచ్చకాయల గురువమ్మ సేవలు మరువలేనివి





**సూర్య మేజర్ న్యూస్**
కామేపల్లి, మండల పరిధిలోని తాళ్ల గూడెం గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకురాలు, కామేపల్లి మండల సిపిఐ కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు, సతీమణి గురువమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం తాళ్ల గూడెం గ్రామంలోని వారి నివాస గృహంలో గురువమ్మ దశదిన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఏపూరి లతా దేవి, మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు, వెంకటకృష్ణ,షేక్ సలీం, అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య యాదవ్. డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, యాదవ్ మహాసభ యువజన నాయకులు చిట్టారు సింహాద్రి యాదవ్.కామేపల్లి, పిఏసిఎస్ చైర్మన్ లు పుచ్చకాయల వీరభద్రం,శతకోటి సత్య నారాయణ. ప్రభాకర్.మండల పరిధిలోని వివిధ పార్టీల నాయకులు గురువమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గురువమ్మ మృతి సిపిఐ కి తీరని లోటని, పార్టీకి ఆమె చేసిన సేవలు మరువలేని వన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని సిపిఐ శ్రేణులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## పంటలను ధ్వంసం చేసే సంస్కృతి తగదు

**– సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):

పొలాల్లో సాగు చేస్తున్న పంటలను ధ్వంసం చేసే సంస్కృతి తగదని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హెచ్చరించారు. మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్ కు చింతకాని మండల పరిధిలోని నాగులవంచ రెవిన్యూ లో వున్న మూడు ఎకరాల విస్తీర్ణంలో వరి, పెసర పంటలను సాగు చేశాడని తెలిపారు. ధ్వంసం కాబడిన పంట పొలాలను సోమవారం ఆయన సిపిఎం పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆ పంటలను అదే గ్రామానికి చెందిన నంజాల నాగేశ్వరరావు ధ్వంసం చేసినట్లు ఆరోపించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మల్లు నందిని పేర్లు చెబుతూ మాజీ సర్పంచి యర్రంశెట్టి సుబ్బారావు పంటలను ఫోటో ధ్వంసం చేసేలా ప్రోత్సాహం అందించారని తెలిపారు. ఇలాంటి సంఘటన నిజంగా భట్టికి తెలిసే జరుగుతున్నాయా? లేక వారి పేర్లు చెప్పి కాంగ్రెస్ నాయకులు చేస్తున్నారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. వీటిపై అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత భట్టి విక్రమార్కపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, సిపిఎం సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, గుగులోతు నరేష్ తదితర సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

## ఏదులాపురం ఈదుల చెరువు సర్వే...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాలు**



ఏదులాపురం మున్సిపాలిటీ సూర్య మెజర్ న్యూస్:

ఏదులాపురం ఈదుల చెరువు సర్వే నిర్వహించారు. దీనిని ఏదులాపురం మున్సిపాలిటీ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి సూచనలతో రెవెన్యూ సర్వేయర్ సతీష్ రెడ్డి, ఇరిగేషన్ ఏఇ మందీప్ నేతృత్వంలో ట్రైని సర్వేయర్లతో చేపట్టారు. అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి డిజిటల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టం(డిజిపియస్) ద్వారా కో ఆర్డినెట్లు గుర్తించి మార్కింగ్ చేశారు...సుమారు 30 ఎకరాల వరకు ఆక్రమణలో ఉన్నట్టు అంచనా వేశారు.

## తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలని ప్రొఫెసర్ కోదండరాంకు వినతి పత్రం అందించిన తాళ్లపల్లి మురళి



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):

మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రొఫెసర్ కోదండరాంకు తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు తాళ్లపల్లి మురళి వినతిపత్రం అందించారు. తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని కోరారు ఉద్యమకారులు అనారోగ్య కారణాలతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణ ఉద్యమకారులకు అన్యాయం చేయాలని కోరారు.

## రేషన్ డీలర్ల కమిషన్ వెంటనే విడుదల చేయాలి

**-తహసిల్దార్ కి వినతి పత్రం అందజేత.**



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

పెనుబల్లి మండల రేషన్ డీలర్లు తమ సమస్యలు పరిష్కరించాలని పెనుబల్లి మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు పోతురాజు రామారావు ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ సూర్యనారాయణమూర్తికి వినతి పత్రం అందజేశారు. పెనుబల్లి మండలంలోని రేషన్ డీలర్లకు ఐదు నెలల నుండి కమిషన్ విడుదల కాకపోవడం పట్ల విచారం వ్యక్తం చేసారు. కమిషన్ రానందున అప్పుల పాలై అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వెంటనే కమిషన్ను విడుదల చేయాలని వారు కోరారు. ప్రభుత్వ ఆదేశాలతో జూన్ జూలై ఆగస్టు మూడు నెలలు ఉదయం 7 గంటల నుండి రాత్రి పది గంటల వరకు అత్యంత పారదర్శకంగా రేషన్ బియ్యాన్ని లబ్ధిదారుకు అందజేశామని వారు అన్నారు. ఈ నెల కమిషన్ ఆ నెలలో డీలర్ల ఖాతాలో జమ చేయని కారణంగా అనేక ఇబ్బందులు గురికావాల్సి వస్తుందని వాపోయారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్లకు ఇచ్చే కమిషన్ను వేరు వేరుగా కాకుండా పాత పద్ధతిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రేషన్ డీలర్ల కమిషన్ ఒకేసారి విడుదల చేసి రేషన్ డీలర్ల ఖాతాలో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటూ తహసిల్దారికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## శాంతి మార్గంలో సమిష్టిగా కదులుదాం..

**-సంఘటితమై ముందుకు సాగుదాం..**

**-ఖమ్మం కార్పొరేషన్ లో సరధినగర్, ప్రకాష్ నగర్ పోలీస్ లైన్ ప్రాంతాలలోవడివడిగా ఆర్పివి నూతన కమిటీల నియామకాలు.., -ప్రకాష్ నగర్ ప్రాంతంలో జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ కు ఘన స్వాగతం..**

**-నూతన కమిటీ నేతలకు జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ ఘన సత్కారం..**



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :

భారతదేశ వ్యాప్తంగా గల ముస్లిం మైనార్టీల ఐక్యతను బలోపేతం చేస్తూ.. వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతూ.. ముస్లిం హక్కుల సాధన కోసం శాంతి మార్గంలో పయనిస్తూ తమ హక్కులను సాధించుకుంటూ ముందుకు వెళ్లడమే రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ సంస్థ ధ్యేయమని ఆ సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ అన్నారు.. తొలుత ఖమ్మం నగరంలోని సారథి నగర్ ప్రకాష్ నగర్ పోలీస్ లైన్ ప్రాంతాలలో నూతన కమిటీల నియామకం ఘనంగా జరిగింది. ప్రకాష్ నగర్ పోలీస్ లైన్ మస్జిద్ ఏ సిద్ధిఖి ప్రాంతంలో నాయకులు డాక్టర్ నజీరుద్దీన్ , జహీర్ , గులామ్ దస్తగిర్, గౌస్ పాషా, మీరా సాహెబ్, ఖదీరుద్దీన్ ఖాన్, పూల బోకె లతో ఘనంగా స్వాగతం పలికారు.. ముస్లిం మైనార్టీ హక్కుల కోసం నిరంతరం శ్రమిస్తున్న సంస్థ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీకు సంస్థ విస్తరణ, సంస్థ కార్యక్రమాలలో తమ వంతు భాగస్వామ్యాన్ని కలుపుకొని హక్కుల సాధన కోసం శ్రమిస్తామని పేర్కొంటూ సయ్యద్ సాదిక్ అలికు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సయ్యద్ సాదిక్ అలీ మాట్లాడుతూ..ముస్లిం మైనార్టీలను చైతన్యవంతులుగా చేస్తూ వారిలో. వక్ఫ్ చట్టాల పట్ల అవగాహన కల్పిస్తూ.. తమ హక్కులను సాధించుకునేందుకు శాంతి మార్గంలో సంస్థ కార్యక్రమాలు ఉంటాయని.. ఆ దిశగా తమ కార్యచరణ ఉండబోతుందని పేర్కొన్నారు.. ఖమ్మం నగరంలో ఆయా మసీదుల ప్రాంతాల వద్ద నూతన కమిటీల నియామకాలు జోరుగా సాగుతున్నాయని, రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ సంస్థ బలోపేతం కోసం అనేకమంది ముందుకు వచ్చి తమను భాగస్వాములు చేయాలని కోరడం హర్షణీయమని ఆయన అన్నారు.. ముస్లిం మైనార్టీల ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని భావించే వారికి గాంధేయ మార్గంలో తగిన గుణపాఠం చెప్పేందుకే తమ కార్యచరణను సిద్ధం చేస్తున్నట్లు ఆయన వివరించారు..ముస్లిం మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా సంస్థను ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని, రాజకీయ పార్టీలకు అతీతంగా సంస్థ కార్యక్రమాలు ఉంటాయన్నారు. నూతన కమిటీల నియామకాలలో భాగంగా విద్యార్థి విభాగం, ఖమ్మం టౌన్ కమిటీ, ఖమ్మం నియోజక వర్గ కమిటీ, మేధావుల విభాగ కమిటీ-01 , -02, -03, దీన్ కమిటీ, పలు విభాగాలతో పాటు సంస్థ కమిటీల విస్తరణ ఉంటుందని ఖమ్మం నగరంలో పాండురంగాపురం 2 వ డివిజన్, 4 వ డివిజన్, గొల్లగూడెం, రాజన్నపేట, మోమినాన్, నిజాంపేట, రహమత్ నగర్ ప్రాంతాలలో కమిటీల ఏర్పాటుతో నాయకులలో ఉత్సాహం ఉరకలు వేస్తుందన్నారు. ఖమ్మం నగరంలోని 60 డివిజన్లలో 60 కి 60 డివిజన్లు తమ సంస్థ నూతన కమిటీలు ఉండబోతున్నాయని ఇప్పటికే మూడు జిల్లాల్లో ఆయా గ్రామాలలో ఖమ్మం జిల్లాతో కలుపుకొని 100 కమిటీల ఏర్పాటు అనంతరం ఖమ్మం కార్పొరేషన్ లో ప్రవేశించడం జరిగిందని తెలిపారు.. ముస్లిం మైనార్టీల హక్కుల సాధన కోసం, వారి అభ్యున్నతి కోసం సంక్షేమమే ధ్యేయంగా తమ సంస్థ కార్యక్రమాలు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుంచి దేశ రాజధాని ఢిల్లీ వరకు శాంతి మార్గంలో సంస్థ కార్యక్రమాల కార్యచరణ సిద్ధమైందని వెల్లడించారు.. ఇప్పటికే ఖమ్మం జిల్లా, మహబూబాబాద్ జిల్లా, సూర్యాపేట జిల్లా, నల్గొండ జిల్లాలలో కమిటీల విస్తరణ జరిగిందని తెలుపుటకు సంతోషిస్తున్నామని పేర్కొన్నారు..ప్రకాష్ నగర్ పోలీస్ లైన్ ప్రాంత నూతన కమిటీ నియామకం..అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎండి గౌస్ పాషా, ఎండి మహబూబ్పాషా, గౌరవ సలహాదారులుగా సయ్యద్ అఫ్సర్, మన్సూర్ అలీ, ఉపాధ్యక్షులుగా మీరా సాహెబ్,సహాయ కార్యదర్శిగా ఎస్ కే నూరుద్దీన్, కోశాధికారిగా రెహానా, ఈసీ సభ్యులుగా మన్సూర్ అలీ, సయ్యద్ అఫ్సర్, సయ్యద్ ఫిరోజ్, ఎస్కే ఆసిఫ్, ఎండి వసీం, ఎండి ఫిరోజ్, ఎండి సల్మాన్, ఎండి షకీల్, ఎండి ఇంతియాజ్, ఎస్ కే జానీ బాబా, సయ్యద్ అబ్బాస్, సోషల్ మీడియా ఇంచార్జ్ ఖదీరుద్దీన్ లను నియమించారు..సారధి నగర్ నూతన కమిటీ నియామకం..సారధి నగర్ ప్రాంత అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా అబ్దుల్ ఖాదర్, గౌస్, గౌరవ సలహాదారులుగా ఎం ఏ ఆర్ ఫారూక్, మీరా సాహెబ్, వీఆర్వో సంఘం రాష్ట్ర అధ్యక్షులు మీరా సాహెబ్, ఉపాధ్యక్షులుగా అబ్దుల్ హాది, సహాయ కార్యదర్శిగా ఆరిఫ్, కోశాధికారిగా ముంతాజ్ బేగం, ఈసి సభ్యులుగా జహీర్ బాబా, బాజీ, షమీ,ఫరీద్, నజీర్, అతిర్, శంషుద్దీన్, యూసుఫ్, యాకుబ్ పాషా, అఫ్జల్ , నవీద్ ఖాన్, సలీం, ఖలీం శంషుద్దీన్ నిజాం అజీజ్ బేగ్, లను నియమించారు..నూతన కమిటీ నియామకం పట్ల ఖమ్మం జిల్లా ముస్లిం మైనార్టీ ప్రజలు, తెలంగాణ రాష్ట్ర రాజ్యాంగ పరిరక్షణ వేదిక ముఖ్య బాధ్యులు హర్షం వ్యక్తం చేశారు.. ఈకార్యక్రమంలో ఆర్పివి సంస్థ నిజాం పేట అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ఖైజర్, అహ్మద్ పాషా, మోమినాన్ అధ్యక్షులు అడ్వకేట్ నూరుల్ హక్, ఆర్.పి.వి. మోమినాన్ కమిటీ గౌరవ సలహాదారులు జనాబ్ సయ్యద్ ఇస్మాయిల్, జనాబ్ హాఫీస్ జాకీ ఉల్లాహ్ సీనియర్ నాయకులు ఖలీల్ అహ్మద్ (విశ్రాంత ఉపాధ్యాయులు), నిజాంపేట ముస్లిం మైనార్టీ నాయకులు, పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ నజీరుద్దీన్, పాండురంగాపురం మస్జిద్ – ఎ – ఖుబా మాజీ సదర్ మహమ్మద్, తిరుమలాపాలెం మండల అధ్యక్షులు సయ్యద్ సైదా, డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ జనాబ్ జహంగీర్, నేలకొండపల్లి మండలం అధ్యక్షులు సుభాని, రెహమాన్, నాయకులు జహీర్, గులాం దస్తగీర్, అబ్దుల్ సత్తార్, మస్తాన్, ఎండీ.జబ్బార్, తాజుద్దీన్, జానీ, అబ్దుల్, మహబూబ్ అలీ, జమీల్, సాజిద్, రహీం, అల్లాబక్ష్, జర్నలిస్ట్ జానిపాషా శుభాకాంక్షలు తెలిపారు.

# రేషన్ డీలర్లకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి

### తాహసిల్దార్ కు వినతి పత్రంఅందజేత



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)** - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రేషన్ డీలర్లకు ఐదు నెలలగా పెండింగ్లో ఉన్న బిల్లు రావాలని పాల్వంచ తహసిల్దార్ కార్యాలయం ముందు రేషన్ డీలర్లు నిరసన వ్యక్తం చేసి తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు అధ్యక్షులు,పెండ్యాల కృష్ణమూర్తి ,ప్రధాన కార్యదర్శి,నెమలి పూరి రాజయ్య, అంగోత్ భావసింగ్, కూర చంద్రం, కాట్రగడ్డ శ్రీనివాస్, దేవి, రాజీనామెరి, సోయం ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు బిల్లులు మంజూరు చేయండి

### హౌసింగ్ డైరెక్టర్‌కి వినతి పత్రం ఎంపీపీ మంజు భార్గవి



**ఆళ్లపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** ఆళ్లపల్లి మండల పరిధిలోని రాయపాడు గ్రామపంచాయతీ పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన ముత్తాపురం గ్రామంలో నలుగురు ఇందిరమ్మ ఇల్ల లబ్ధిదారులకు బిల్లులు మంజూరు చేయాలని మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి కోరారు. దీనిలో భాగంగా బేస్మెంట్ లెవెల్ బిల్లులు నిలిపి వేసిన కారణంగా మంజు భార్గవి సోమవారం హైదరాబాద్ లో తెలంగాణ హౌసింగ్ బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.

# జూలూరుపాడు ఐకెపి ఏపిఎంగా రామకృష్ణ





సన్మానించిన సెర్ప్ సిబ్బంది

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** - మండల ఐకెపి అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ (ఏపిఎం)గా రామకృష్ణ బాధ్యతలు చేపట్టారు. బదిలీల్లో భాగంగా రామకృష్ణ చుంచుపల్లి నుంచి జూలూరుపాడుకు వచ్చారు. సెర్ప్ కార్యాలయానికి తొలిసారిగా వచ్చిన రామకృష్ణ కు సిబ్బంది స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీసీలు బండ్ల మధుసూదన్ రావు,దారావత్ నాగేశ్వరావు,రామారావు,కార్యాలయ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు గుగులోత్ ప్రియాంక,రాంబాబు నాయక్ పాల్గొన్నారు.

# షరతులు లేకుండా సరిపడి యూరియా అందించాలి

### మండల బిఆర్ఎస్ పార్టీ డిమాండ్



**అన్నపురెడ్డిపల్లి సూర్య (మేజర్ న్యూస్)** - ఎలాంటి షరతులు లేకుండా రైతులకు సరిపడా యూరియా అందించాలని బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కొత్తూరు వెంకటేశ్వరావు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక లో మండల బిఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టి, వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రశాంత్ కు రైతులకు తక్షణమే యూరియా అందించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు యూరియా అందని ద్రాక్షగా మారిందని, యురియా కోసం రైతుల పడుతున్న గోషను చూడలేక బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, నియోజకవర్గం ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరావు, మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు ఆదేశానుసారం. మండల బిఆర్ఎస్ నాయకులు రైతు వేదిక వద్ద నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయిందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కళ్ళు తెరుచుకొని రైతులకు సరిపడా యూరియాను అన్ని ఎరువుల దుకాణాలలో లభించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకురాలు- మాజీ ఎంపీపీ సున్నం లలిత, జిల్లా నాయకుడు భారత రాంబాబు, మండల నాయకులు వీరబోయిన వెంకటేశ్వర్లు, పుచ్చకాయల నర్సారెడ్డి, చల్లా రాంబాబు, వీరబోయిన అప్పారావు, చెరుకూరి ప్రసాద్, వడ్డేపల్లి వెంకటేశ్వరరావు, మిరియాల కృష్ణ, ఓరుగంటి హుస్సేన్, బిఆర్ఎస్ పార్టీ యూత్, కార్యకర్తల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులకు అండగా ఉంటాం

### కాంపెల్లి కనకేష్ పటేల్

### చనిపోయిన కుడక వెంకన్న కుటుంబానికి తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం చేయూత



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)** - మండలపరిధిలోని సత్యనారాయణపురం (మొండికట్ట) గ్రామ నివాసి మున్నూరు కాపు సంఘం సభ్యుడు కుడక వెంకన్న ఆరోగ్యంతో నిన్న ఉదయం చనిపోయారు. వారిది చాలా నిరుపేద కుటుంబం దహన సంస్కారాలు చేయడానికి కూడా వారి కుటుంబం వద్ద డబ్బులు లేకపోవడంతో ఆ గ్రామానికి చెందినటువంటి వారు విరాళాలు వేసుకుని దహన సంస్కారాలు చేస్తున్నారని, కుడక వెంకన్న కుటుంబాన్ని ఆదుకోవాలని తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఆయన తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం యొక్క వాట్సాప్ గ్రూప్ లో ఈ విషయాన్ని తెలియపరచగా స్పందించిన గ్రూపు సభ్యులు స్వచ్ఛందంగా రూ 27,816లు విరాళాలు అందించగా వాటిని కుడక వెంకన్న కుటుంబ సభ్యులకు అందించడం జరిగినది. ఈ సందర్భంగా కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ పాల్వంచ పట్టణ, మండలాలలో ఉన్నటువంటి మున్నూరు కాపులకు ఎటువంటి ఇబ్బంది వచ్చిన ఆదుకోవడానికి తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం ముందుంటుందని మున్నూరు కాపులలో ఉన్నటువంటి పేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడానికి తమ సంఘ సభ్యులు సహృదయంతో చేయుత అందిస్తున్నారని, గతంలో జగన్నాధపురం గ్రామ నివాసి శ్రావణపు పెద్దులు, సోములగూడెం గ్రామ నివాసి పెద్దినీటి అనసూయ, పాల్వంచ పట్టణ నివాసి కోలా అంజన్ రావు కుటుంబాలకు తమ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించామని, మున్నూరు కాపు కుటుంబ సభ్యులు ఇబ్బంది పడుతున్నారని తెలియపరచగానే తమ సంఘ సభ్యులు స్వచ్ఛందంగా తమకు తోచిన విరాళాలు అందించి వారిని ఆదుకుంటున్నారని ఈ సందర్భంగా విరాళాలు అందించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని భవిష్యత్తులో కూడా ఎవరికి ఇబ్బంది వచ్చినా ఇలాగే సహకరించి ఆదుకోవాలన్నారు. ఈ సందర్భంగా విరాళాలు అందించినటువంటి ముఖ్యులు చింతా నాగరాజు, ఆకుల ఆనంద్ మద్దుల వీర మోహన్ రావు, ఎడవల్లి నవీన్, యామినేని ఉప్పల్ రావు, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, తోట మల్లేశ్వర రావు, గంధం నరసింహారావు, కనకం రామయ్య, ముళ్లపాటి శ్రీకాంత్ తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు చింత నాగరాజు, ఆకుల ఆనంద్, పూజల ప్రసాద్, తోట లోహిత్ సాయి, సత్యనారాయణపురం గ్రామస్తులు అన్నం ప్రభాకర్, బండారి వేణు, బండి వెంకన్న, మద్దిరాల అశోక్, దేశెట్టి కృష్ణయ్య, కుడక వెంకన్న కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 6వ తేదీన గూడెంలో గణేష్ నిమజ్జనం ఉత్సవం

### విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన ఉత్సవ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్.



**కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-** ప్రతి ఏడాది నిర్వహించే వినాయక ఉత్సవాలు ఈనెల 27వ తేదీన ప్రారంభమై సెప్టెంబర్ 6వ తేదీన నిమజ్జన ఉత్సవంతో ముగుస్తాయని గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలో భజన మందిరం సమీపంలోని వివేకానంద హై స్కూల్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ తరువాత ఆ స్థాయిలో ఒక్క కొత్తగూడెంలో మాత్రమే గణేష్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారని, 50 ఏళ్లుగా అంగరంగ వైభవంగా ఉత్సవాలు జరుగుతున్నాయని ఈ ఏడాది కూడా ఆ స్థాయిలోనే నిర్వహించేందుకు కమిటీ నిర్ణయించిందని వివరించారు. ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించడం హర్షించదగిన విషయమన్నారు. అదేవిధంగా పోలీస్ శాఖ కూడా మానవతాదృక్పథంతో వ్యవహరించి మైక్ పెర్మిషన్ కు సంబంధించిన రూ 1500 అనుమతులను ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని, విచ్చలవిడిగా కనెక్షన్లు ఇవ్వకుండా మండపాల నిర్వహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు, స్థానికులకు, వాహనదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మండపాలు నిర్మించుకోవాలని విజ్ఞప్తి చేశారు. గణేష్ నిమజ్జనం రోజున విగ్రహాలతో క్రమశిక్షణగా ప్రకాశం స్టేడియం కు సాయంత్రం 4 గం.లకు చేరుకొని అక్కడ పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం శోభాయాత్రగా సూపర్ బజార్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన స్వాగత వేదిక వద్దకు చేరుకోవాలన్నారు. పోలీస్ శాఖ సూచనలు పాటిస్తూ మద్యం, గంజాయి వంటి వ్యసనాలకు దూరంగా ఉంటూ యువత భక్తి భావంతో ఈ కార్యక్రమం నిర్వహించాలని కోరారు. గణేష్ మండపాలకు బ్యానర్లు, జెండాలు, పూజా ద్రవ్యాలు ఉచితంగా పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు కొదమ సింహం పాండురంగాచార్యులు, పలివేల సాంబశివరావు, విశ్వహిందూ పరిషత్ ఖమ్మం విభాగ్ ప్రధాన కార్యదర్శి గడదేశి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి దారా రమేష్, ఉపాధ్యక్షులు మెరుగు చింటేశ్వరరావు, కోశాధికారి వందనపు శ్రీధర్, ప్రచార కార్యదర్శి గుమలాపురం సత్యనారాయణ, కొల్లు పద్మ, సాగర్, సందీప్, పులిగంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో రైతులకు యూరియా అందించాలి

### రైతుల పక్షాన నిరసన తెలిపిన బిఆర్ఎస్ శ్రేణులు



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** - రైతులకు పండించే పంటలకు షరతులు లేకుండా యూరియా అందించాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాయం నరసింహారావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతులతో కలిసి చలగట్టు పాతూరు సొసైటీ వద్ద ప్రధాన రహదారిపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో నరసింహారావు మాట్లాడుతూ... తప్పుడు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచిన రైతులను పట్టించుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించే పంటలకు సకాలంలో యూరియా కూడా సరపరా చేయలేని దీనస్థితిలో ఈ ప్రభుత్వం కళ్ళు మూసుకొని ఉందన్నారు. అనంతరం రైతుల సమస్యలను పరిష్కరించి, సకాలంలో ఎరువులు అందించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతు వేదికలో వ్యవసాయ శాఖ అధికారి అనిల్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎస్కె బాబా, కోపరేటివ్ చైర్మన్ గొగ్గెల రామయ్య, కోపరేట్ డైరెక్టర్ సాంబశివరావు, సోషల్ మీడియా ఆదాం, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరతపై టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా





**అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)-** రాష్ట్ర వ్యాప్తంగా రైతులు సకాలంలో యూరియా కొరత ఉండటంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయంపై మణుగూరు, అశ్వాపురం మండలాల రైతు వేదికల వద్ద టిఆర్ఎస్ పార్టీ మండలాల అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, కోడి అమరేందర్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి వ్యవసాయ శాఖ అధికారులకు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు విత్తనాలు వేసి పంటలు ఎరువులు దొరక్క తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పంటలు ఎండిపోవడమే కాకుండా రైతుల ఆర్థికంగా దెబ్బతింటున్నారన్నారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని, గత ప్రభుత్వంలో ఎన్నడూ యూరియా లేదని ముందు చూపులేని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు యూరియా సకాలంలో సరఫరా చేయలేకపోవడంతో రైతులు రోడ్లపైకి రావలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు యూరియా కొరత వలన పంటల పెరుగుదల ఆగి, దిగుబడులు తగ్గుతున్నాయని అన్నారు. తక్షణమే ప్రభుత్వం రైతులకు యూరియా కొరత లేకుండా తగిన విధంగా వ్యవసాయ శాఖ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని లేని పక్షంలో రైతులు భవిష్యత్ లో కష్టాల్లో పడి అప్పుల్లో కూరుకుపోతారని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి యూరియా కొరతలు రాకుండా ముందుగానే ప్రణాళికతో యూరియా నిలువలు ఉంచే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రైతులకు అవగాహన కల్పించి ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు రైతుల సమస్యలను పరిష్కరించడంలో ఆలస్యం జరుగుతే బిఆర్ఎస్ పార్టీ తరపున పెద్ద ఎత్తున పోరాటాలు ఆందోళనలు నిరసనలు తప్పవని ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కుంట లక్ష్మణ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దంగుల కృష్ణ, తాళ్లపల్లి యాదగిరి గౌడ్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు జావిద్ పాష, మాజీ ఎంపీటీసీ మేకల రవి, మడి వీరన్నబాబు,బీసీ సెల్ అధ్యక్షులు అక్కి నరసింహారావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు వేర్పుల సురేష్, దర్శనాలు శ్రీనివాస్, పప్పుల ప్రసాద్,బర్ల సురేష్, ముసా, సకిని బాబురావు, దాసరి వెంకన్న, మండల యువజన అధ్యక్షులు బోశెట్టి రవి, పట్టణ యువజన అధ్యక్షులు గుర్రం సృజన్, యువజన నాయకులు జక్కం రంజిత్ కుమార్, పద్దం శ్రీనివాస్, మండల మహిళా నాయకులు రేగులగడ్డ సుజాత, మడి స్వరూప, మేకల సుప్రియ, కర్నే సుహాసిని, మేకల జోష్ణ , బొగ్గం రజిత, తదితరులు పాల్గొన్నారు.

# ఎటువంటి ఆంక్షలు లేకుండ యూరియ, ఎరువులు సరఫరా చేయాలి

## బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ డిమాండ్



**దమ్మపేట ,సూర్య(మేజర్ న్యూస్) –** రైతులకు ఎటువంటి ఆంక్షలు, కొరత లేకుండా యూరియ, ఎరువులు సరఫరా చేయాలనీ బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ కాంగ్రెస్ ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల వ్యవసాయశాఖ అధికారి కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి, వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేసారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రంలో రైతులకు యూరియ కొరతతో ఇబ్బందులు పడుతున్నారని, త్వరగా యూరియ, ఎరువులు కొరత లెకండా చుడాలన్నారు. రాష్ట్రంలో నెలకొన్న యూరియా కొరత వల్ల రైతులు తమ పంటలకు ఎరువులు దొరక్క తీవ్ర ఆందోళనలో ఉన్నారు. రైతు భవిష్యత్తు దెబ్బతింటున్నా, పంటలు ఎండిపోతున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఏ చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యూరియా కొరతకు పూర్తి కారణం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలన, నిర్లక్ష్యం, రైతుల పట్ల నిర్లిప్త వైఖరి వహిస్తున్నారని తెలిపారు. గత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ బిఆర్ఏస్ ప్రభుత్వంలో రైతులకు సరైన సమయానికి ఎరువులు అందించి ఏలోటు రాకుండా చూసుకున్నారాని గుర్తు చేసారు. రైతు సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, యూరియా సరఫరా నిరంతరాయంగా, పారద ర్శకంగా, బ్లాక్ మార్కెట్ లేకుండా, ఎటువంటి ఆంక్షలు లేకుండా, రైతులకు యూరియ బస్తాల పరిమితి విధించకుండా రైతుకు నిజమైన ధరకు అందించాలని డిమాండ్ చేసారు. అలాగే యూరియ సరైన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందించకపోవటం వలన నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ప్రత్యేక పరిహారం అందించాలని, భవిష్యత్తులో యూరియ కొరత రాకుండా ప్రత్యేక ప్రణాళికతో నిల్వలు ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దొడ్డా రమేష్, నియోజకవర్గ నాయకులు సోయం విరభద్రం,పార్టీ రైతు సంఘం అధ్యక్షులు అంకత ఉమ మహేశ్వరావు, పార్టీ నాయకపోడు సంఘం నాయకులు రావుల శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసుబాబు, నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు, మండల ఎస్.సి సెల్ అధ్యక్షులు రావూరి వీరయ్య, మండల నాయకులు చీకటి రామయ్య, మోరంపూడి రత్నజీ, బేతిని నాగేశ్వరావు, చీపు వెంకటేశ్వరావు, అబ్దుల్ జిన్న, మాజీ ఎంపీటీసీ కాసిన శ్రీనివాసరావు, వల్లెపు నాగేశ్వరావు, పాకనాటి శ్రీనివాసరావు, మద్దెల పుల్లారావు, పాస్యం ప్రసాద్, లాలు, మాదాసు సుదర్శనరావు, గుత్తి శ్రీనివాసరావు, రూప రాంబాబు, దండి లక్ష్మీనారాయణ, మిచ్చేర నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికీ యూరియా అందజేయాలి : కొట్టి వెంకటేశ్వరరావు



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** రాష్ట్రంలోని రైతులందరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా యూరియా అందజేయాలని లేనియెడల కాంగ్రెస్ ప్రభుత్వం పై రైతుల తిరుగుబాటు తప్పదని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, కొత్తగూడెం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్చార్జ్ వనమా వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు కొట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో యూరియా కొరత పట్ల దృష్టి పెట్టి రైతులకు యూరియా అందించాలని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఏఓ కి వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రైతు సంఘం నాయకులు కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, బట్టు కనకరాజు, బానోత్ శ్రీకాంత్ నాయక్, చిర్రా వెంకన్న, తరాల మహేష్, లావుడియా వెంకటేష్, బద్రు,భానోత్ రవి ,పొగాకు వెంకటేశ్వర్లు ,మాలోత్ రాజు ,కొంపల్లి వెంకన్న పరిపూర్ణ చారి, తరాల దాము, జక్కుల శీను, మాలోతు రాజు, లాల్ తండ శీను, మాజీ సర్పంచులు కోరెం చంద్రశేఖర్ ,తాడూరి రజాక్ మాజీ వార్డు సభ్యులు పొదిలి వెంకటాచలం, కోట రాంబాబు గోనె సురేష్ తంబళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పడమట నర్సాపురం కాలనీ, దేశ్యతండాలకు తీరనున్న నీటి కష్టాలు



## డిఎంఎఫ్టి నిధులతో మంజూరైన రెండు బోర్లు

## ఫలించిన లేళ్ల గోపాలరెడ్డి కృషి

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని పడమట నరసాపురం కాలనీ,దేశ్య తండా ప్రజల నీటి కష్టాలు అతిత్వరలో తీరనున్నాయి.గ్రామ ప్రజల నీటి కష్టాలు పరిష్కరించడానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల గోపాలరెడ్డి వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి లతో మాట్లాడి సమస్యను వివరించారు.వారి సహకారంతో కాలనీ,తండా ప్రజల సమస్య జిల్లా కలెక్టర్ ద్రుష్టికి వెళ్ళింది.జిల్లా కలెక్టర్ స్పందించి డి ఎం ఎఫ్ టి నిధుల ద్వారా నరసాపురం గ్రామానికి రెండు బోర్లను మంజూరు చేశారు.మండల పంచాయితీ రాజ్ శాఖ అధికారి కార్తీక్ రెడ్డి,ఆర్డబ్ల్యూఎస్ అధికారి యాస్మిన్ గ్రామానికి రెండు కొత్త బోర్ లు మంజూరయ్యాయని తెలిపి బోర్ పాయింట్ స్థలం పరిశీలించారు.కాలనీ,తండా ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం అయ్యేవిధంగా కృషిచేసిన లేళ్ల గోపాల రెడ్డి కి పడమట నరసాపురం కాలనీ,దేశ్య తండా ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హారిక,గ్రామస్తులు బొర్రా నరసింహారావు, శాసయ్య, దామెర్ల క్రాంతికుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కోనేరు నాగేశ్వరావు పుట్టినరోజు వేడుకలు

## పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** సీనియర్ లైన్స్ క్లబ్ మెంబర్ కోనేరు నాగేశ్వరావు పుట్టినరోజు వేడుకలు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కోనేరు నాగేశ్వరరావు పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని ఎన్ కె నగర్ గ్రామపంచాయతీలో పని చేస్తున్న పారిశుద్ధ కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ లయన్స్, కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి కోనేరు పూర్ణచంద్రావు పాల్గొని మాట్లాడారు. పారిశుద్ధ కార్మికుల సేవలు వెలకట్టలేవని ఈ సందర్భంగా తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం శుభపరిణామనీ, ప్రతి ఒక్కరు తమ వంతుగా సహాయ సహకార అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్, కార్యదర్శి కలవల చంద్రశేఖర్, కోశాధికారి శైలం జై కుమార్, లైన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు పల్లపోతు శ్రీనివాస్, షేక్ దస్తగిరి, శ్రీధర్ రావు, కొయ్యడ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా రైతులకు యూరియా అందించాలి



**కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-** రైతులు పండించే పంటలకు ఏటువండి షరతులు లేకుండా యూరియా అందించాలనీ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రావుల సోమయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో రైతులతో కలిసి ప్రధాన రహదారిపై ఆయన నేతృత్వంలో బీఆర్ఎస్ కార్యకర్తలు నిరసన తెలిపారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తపుడు హామీలతో గద్దెదిగిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20నెలలు గడిచినా రైతులు సమస్యలపై చిత్తశుద్ధి చూపడం లేదు. రైతులు పండించే పంటలకు కావలసిన యూరియాను సకాలంలో సరఫరా చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఈ ప్రభుత్వం రైతుల కష్టాలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది అని రావుల సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం రైతుల సమస్యలు వివరిస్తూ వ్యవసాయ అధికారికి వినీత పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**జిఎం కి మెమొరాండం ఇచ్చిన గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ**

**మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన కార్మికుల వారసులకు త్వరగా ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్**



కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)– కొత్తగూడెం ఏరియా గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ ఆధ్వర్యంలో సోమవారం జిఎం షాలెం రాజు నీ కలిసి పలు కార్మిక సమస్యల పై మెమొరాండం ఇచ్చారు. అనంతరం నాయకులూ మాట్లాడుతూ ముఖ్యంగా మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన కార్మికుల వారసులకు సుమారు 42మందికి మెడికల్ ఎగ్జామినేషన్ పూర్తి అయి 5 నెలలు గడుస్తున్న వారి వారసులకు ఇంకా నియామక ప్రక్రియను పూర్తి చెయ్యలేదన్నారు. దాని వల్ల 42 కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా వారు ఉద్యోగాల ఉత్తర్వుల కోసం ఎదురుచూస్తున్నారని వారికి వీలైనంత త్వరగా ఉద్యోగ నియామక పత్రాలను అందించాలని డిమాండ్ చేశారు. చిన్న చిన్న కారణాలతో నియామక ప్రక్రియ పూర్తికాని అభ్యర్థులకు కూడా వారి నెలల తరబడి కుటుంబ పోషణకు ఇబ్బందిగా ఉన్నందున వారికి కూడా వీలైనంత త్వరగా న్యాయం చేసి నియామక పత్రాలు అందించాలని కోరారు. సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చూస్తాను అని జిఎం హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ రావు, సహాయ కార్యదర్శి గట్టయ్య,సత్తుపల్లి కార్యదర్శి సముద్రాల సుధాకర్, సివిల్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్, వర్క్ షాప్ పిట్ కార్యదర్శి మధు కృష్ణ,జిఎం కార్యాలయం పిట్ కార్యదర్శి సౌజన్య మరియు తాతిదారులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాజాత



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కళాకారులు

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)– పరిసరాల పరిశుభ్రత పై తెలంగాణ సంస్కృతిక సారథి కళాకారులు మండలంలోని వినోభానగర్ గ్రామంలో సోమవారం కళాజాత నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పౌర సంబంధాల అధికారి పర్యవేక్షణలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు గ్రామాలలో పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పై తమ పాటల ద్వారా అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండకపోతే సంభవించే అనర్థాలను ప్రజలకు వివరించారు. ప్రజలు ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేనియెడల దోమలు విజృంభించుతాయని, అవి కుట్టడం వల్ల ప్రాణాంతకమైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా వంటి విష జ్వరాల బారిన పడే అవకాశం ఉంటుందని ప్రజలకు తెలుపుతు చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం కాంపెల్లి బాలు, పాగి వెంకన్న, పమ్మి రవి, గోవింద గురవయ్య, అలవాల కృపానందం,షేక్ మూస, యంగల కుమారి, ముత్తవరపు ధనలక్ష్మి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ





కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెంలోని వనవాసీ కళ్యాణ పరిషత్ సేవాలాల్ మహారాజ్ విద్యార్థి నిలయంలో ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీసత్యసాయి సమాజ సేవా ట్రస్ట్ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కొత్తగూడెం డీస్పీ షైక్ అబ్దుల్ రహమాన్, 1 టౌన్ సిఐ కరుణాకర్ హాజరై అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఫౌండేషన్ శ్రీకాంత్ లడ్డు, టీం మెంబెర్స్, శివ, ఉదయ్, సుధీర్ బాబు, సత్యసాయి, కౌశిక్, ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యువకులు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**3వ టౌన్ సీఐ శివప్రసాద్**



కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్) – యువకులు వ్యసనాలకు దూరంగా ఉండాలని పట్టణ 3వ టౌన్ సిఐ కె. శివప్రసాద్ అన్నారు.పట్టణంలో పవర్ హౌస్ జిమ్ నిర్వాహకులు,కోచ్ షమీఉద్దీన్ జిమ్ ప్రారంభించి 10వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సంధర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శివప్రసాద్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా సక్రమమైన మార్గంలో వెళ్తూ తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని,ప్రతీ రోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా దృఢంగా,ఆరోగ్యంగా ఉంటారన్నారు.మనం ఏదైతే లక్ష్యం నిర్దేశించుకుంటామో దాని ఫలితం కోసం మనమే కష్టపడాలని ప్రతీ కష్టానికి ఫలితం తప్పకుండా ఉంటుందన్నారు. ప్రతీ ఒక్కరూ ఒక లక్ష్యం పెట్టుకొని ఆ లక్ష్యం కోసం 365 రోజులు నిరంతరం సాధన చేయాలని, సాధన చేస్తే సాధ్యం కానిదంటూ ఏది ఉండదన్నారు.గతంతో పోల్చుకుంటే క్రీడాకారులకు అత్యాధునిక పరికరాలు అందుబాటులోకి వస్తున్నాయని తద్వారా క్రీడాకారులు ఎక్కువ సాధన చేసి రాష్ట్ర స్థాయిలో,జాతీయ స్థాయిలో జిల్లాకు పేరు వచ్చేలా కృషి చేయాలన్నారు. షమీఉద్దీన్ కోచ్ ఎన్నో ఏళ్ళుగా తన శిక్షణలో వందలాది మంది యువతీ, యువకులను రాష్ట్ర, జాతీయ బాడీ బిల్డింగ్,పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులుగా తీర్చిదిద్దడంలో ఎనలేని కృషి ఉందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్, వై.శివసుబ్రమణ్యం, న్యాయవాది గోపికృష్ణ, మాలోత్ రాజా, ధారా నగేశ్, ఎలక్ట్రికల్ ఏడి రవి, ధర్మేందర్, లారెన్స్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు వాస్తవ లాభాలపై 35% వాటాను ప్రకటించాలి

**టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ**




కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)– కార్మికులకు వాస్తవ లాభాలపై 35% వాటాను ప్రకటించాలని టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ డిమాండ్ చేసారు.సోమవారం కొత్తగూడెం టీబీజీకేఎస్ కార్పొరేట్ ఆఫీసులో వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీను ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా అయన పాల్గొని మాట్లాడరు.సింగరేణిలో కారుణ్య నియామకాలను ఎత్తివేసే ప్రయత్నం చేస్తున్న గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం,ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ సంఘాలు, కార్మికులను మభ్యపెడుతూ కపట నాటకాలు ఆడుతు కార్మికులను కలుస్తున్నారని ఆరోపించారు. గతంలోనూ కారుణ్యా నియమకాలను ఎత్తివేసే విధంగా చేసింది ఈ సంఘాలేనని, తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మికుల అనారోగ్యాలను దృష్టిలో పెట్టుకొని కారుణ్యా నియమాకాలను అమలు చేసిన ఘనత తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నెల 28న బొగ్గు గనులపై నల్ల బ్యాడ్జీలు ధరించి హెచ్.ఓ.డిలకు, ఈ నెల 29 న అన్ని ఏరియాల జిఎమ్ లకు వినతి పత్రాలు సమర్పించనున్నట్లు తెలిపారు.సెప్టెంబర్ 2న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు ధర్నా చెప్పడతామన్నారు.కార్మికులకు ఆదాయపుపన్ను ను రద్దు చేయాలని, అలవెన్స్ లపై ఆదాయపన్నును యాజమాన్యమే చెల్లించాలన్నారు. అనారోగ్య సమస్యలతో మెడికల్ బోర్డ్ కి వెళ్లే కార్మికులందరిని అన్ ఫిట్ చేయాలని, 24 నెలల సర్వీస్ కాల పరిమితిని 36 నెలలకు పెంచాలన్నారు. జులై నెలలో ఫిట్ ఫర్ సేమ్ జాబ్ పంపిన 50 మంది ఉద్యోగులను తిరిగి మెడికల్ బోర్డు కు పిలిచి వారందరిని అన్ ఫిట్(ఇన్వాలిడేషన్)చేయాలని తెలిపారు. వేలం పాటతో సంబంధం లేకుండా సింగరేణికి నూతన బొగ్గగనులు కేటాయించాలని, సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన రూ 43 వేల కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కొత్త ట్రాన్స్ఫర్ పాలసీ ని రద్దు చేయాలి ట్రాన్స్ఫర్ పాలసీ పారదర్శకంగా ఉండేలా చూడాలన్నారు. మెడికల్, ట్రైనింగ్ పూర్తి చేసుకున్న డిపెండెంట్ లకు వెంటనే నియామక పత్రాలు ఇవ్వలని, 35 సంవత్సరాల నుండి 40 ఏళ్లకు వయసు పరిమితిని పెంచిన యాజమాన్యం వారిలో 10వ తరగతి సర్టిఫికేట్ లేని వారిని విజిలెన్స్ కు పంపడాన్ని నిలిపివేసి వారికి వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీను, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, ఇల్లందు వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ జాఫర్ హుస్సేన్, పిట్ సెక్రటరీ సూర్యనారాయణ, సెంట్రల్ జాయింట్ సెక్రటరీ వశీకర్ల కిరణ్ కుమార్ , సెంట్రల్ కమిటీ సభ్యులు బోరింగ్ శంకర్, మాదాసు ఈశ్వర్, గిన్నారపు ఎంటెక్ మహేందర్, ఎల్లి వెంకట్, రవి వర్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయాలి

**రైతులను ఇబ్బందులు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ పాలకులకు బుద్ధి చెప్పాలి**

**కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి డిమాండ్**






కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) – రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతను తగ్గించాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాల మేరకు మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సూచనలతో సోమవారం కొత్తగూడెం రైతు వేదిక ఎదుట బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బైఠాయించి నిరసన తెలిపారు. మండల వ్యవసాయ శాఖ అధికారి కరుణామయి, ఏఈఓ అనూషలకు వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ రైతులకు యూరియా పంపిణీ చేయలేని చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు బుద్ధి చెప్పాలన్నారు. వ్యవసాయ సీజన్లో యూరియా పంపిణీ చేయకుండా రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. చెప్పులను లైన్లో పెట్టి రైతులు రాత్రింబవళ్లు సొసైటీ కేంద్రాల ఎదుట పడిగాపులు కాస్తున్నారని మండిపడ్డారు. రైతులకు యూరియా సరఫరా చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారని మండిపడ్డారు. వెంటనే రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్, కౌన్సిలర్లు ప్రసాద్, తొగర్ రాజశేఖర్, రామిళ్ల మధు, సూరిబాబు, మొయినుద్దీన్, అన్వర్, గోబ్రియా, సాంగు, పూర్ణచందర్, అశోక్ రైతులు పాల్గొన్నారు.

## రూప్లా నాయక్ ఆధ్వర్యంలో చేతన ఫౌండేషన్ సహకారంతో నిరుపేద విద్యార్థులకు బ్యాగుల పంపిణి చేసిన ఎస్సై రమణారెడ్డి






**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)–** నిస్వార్థ సేవే ఏకైక లక్ష్యంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న రూప్లా నాయక్ ను ఆదర్శంగా తీసుకోవాలని ఎస్సై రమణారెడ్డి అన్నారు. రూప్లా నాయక్ ఆధ్వర్యంలో చేతన ఫౌండేషన్ సహకారంతో లక్ష్మిదేవిపల్లి మండలం రేగళ్ల ఎంపీయుపిఎస్ పాఠశాల విద్యార్థులకు స్థానిక ఎస్సై రమణారెడ్డి చేతుల మీదుగా బ్యాగులను సోమవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రమణారెడ్డి మాట్లాడుతు రూప్లా నాయక్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని, పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవడంతోపాటు సేవా భావాన్ని చాటాలన్న లక్ష్యంతో అనేక కార్యక్రమాలు చేస్తున్న రూప్లా నాయక్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ సభ్యులు రషీద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవన్ కుమార్, గ్రామస్తులు మాధవరావు, కిషన్, వెంకన్న, బిక్కులాల్, శోభ, కవిత, విద్యార్థుల తల్లితండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికులందరికీ హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలి





### సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్టు మజ్దూర్ సంఘ్ డిమాండ్

**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేయర్ న్యూస్) –** కాంట్రాక్టు కార్మికులందరికీ హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్టు మజ్దూర్ సంఘ్ డిమాండ్ చేసింది. దేశవ్యాప్త ఉద్యమ కార్యాచరణలో భాగంగా రైటర్ బస్తీ సివిల్ ఆఫీసు వద్ద సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్టు కార్మికుల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏబికేఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ముఖ్య సంఘటన కార్యదర్శి టీ.ఎస్. పవన్‌కుమార్, కాంట్రాక్టు మజ్దూర్ సంఘ్ ప్రధాన కార్యదర్శి ఇనపనూరి నాగేశ్వరరావు తదితరులు హాజరయ్యారు. ఈ సభలో ఏబికేఎంఎస్ జాతీయ కార్యదర్శి మాధవ నాయక్ మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్టు కార్మికులు తీవ్ర శ్రమదోపిడీకి గురవుతున్నారని, గత 12 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము కనీస వేతన చట్టాలు సవరించకపోవడం వల్ల రోజుకు కేవలం రూ.580 మాత్రమే చెల్లించి కార్మికులను దోపిడీ చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ వేతనాల కారణంగా కాంట్రాక్టు కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కోల్ ఇండియాలో అమలవుతున్నట్లే, సింగరేణిలో కూడా హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదనంగా, రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతన సవరణ చట్టాన్ని సవరించి ప్రతి కాంట్రాక్టు కార్మికుడికి నెలకు కనీసం రూ.25వేలు కంటే తక్కువ కాకుండా వేతనం ఇవ్వాలని కోరారు. జీతాల పెంపును ఆలస్యం లేకుండా వెంటనే అమలు చేయాలని బీఎంఎస్ డిమాండ్ చేస్తోందని వివరించారు. కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటా బోనస్, పి ఎల్ ఆర్ బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం పిఎల్ఆర్ బోనస్ అమలులో జాతీయ బీఎంఎస్ నాయకుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి కృషి వలన దేశవ్యాప్తంగా బొగ్గు గని కాంట్రాక్టు కార్మికులకు లాభం చేకూరిందని ఆయన గుర్తు చేశారు. కాంట్రాక్టు కార్మికులు, వారి కుటుంబాల కోసం మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని, అందుకు ఈఎస్ఐ ఆసుపత్రి సేవలు వెంటనే అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, కార్మికులకు కనీస వార్షిక సెలవులు అమలు చేయాలని, అలాగే కాంట్రాక్టు కార్మికులకు క్వార్టర్స్ సదుపాయం కల్పించాలని యాజమాన్యాన్ని కోరారు. చాలా ఏళ్లుగా అన్యాయాలకు గురవుతున్న కాంట్రాక్టు కార్మికుల వెన్నంటి ఎల్లప్పుడూ బీఎంఎస్ నిలుస్తుందని, కాంట్రాక్టు కార్మికుల హక్కులపై ఎవరైనా దాడి చేస్తే బీఎంఎస్ ఊరుకోదని ఆయన హెచ్చరించారు. అంతేకాకుండా, దేశవ్యాప్త ఉద్యమంలో భాగంగా సెప్టెంబర్ 12న హెడ్ ఆఫీస్ ముందు జరగబోయే మహాధర్నా కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులంతా ఐక్యంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## గొల్లగూడెంలో మంచినీటి సమస్య పరిష్కరించాలి

### రాజీవ్ గృహకల్ప మంచినీటి డిస్ట్రిబ్యూషన్ పైపు మరమ్మత్తులు చేయించాలి

### సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు





**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)–** గొల్లగూడెం ఏరియాలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని అలాగే రాజీవ్ గృహకల్ప కు మంచినీళ్లు అందించే వాటర్ ట్యాంకు ద్వారా ఐదు బ్లాకులకు నీళ్లు సప్లై చేసే డిస్ట్రిబ్యూషన్ పైపు మరమ్మత్తులు చేయించాలని సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల అధ్యయనంలో భాగంగా సిపిఎం బృందం గొల్లగూడెం రాజీవ్ గృహకల్పన సందర్శించింది ఈ సందర్భంగా లిక్కి బాలరాజు మాట్లాడుతూ గొల్లగూడెం ప్రాంతంలో మంచినీళ్ల కోసం ప్రజలు గతంలో అనేకసార్లు ఆందోళన చేసిన మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు మంచినీళ్లు అడిగినప్పుడు హడావిడిగా ట్యాంకర్లతో నీళ్లు అరకొరగా సప్లై చేస్తున్నారు తప్ప శాశ్వత మంచినీటి పరిష్కారం చూపట్లేదని ఆయన విమర్శించారు గతంలో వేసిన మిషన్ భగీరథ పైప్ లైన్ నుండి మంచినీళ్లు రావడంలేదని కిన్నెరసాని కూడా వారానికి ఒకసారి రావడం వలన స్థానిక ప్రజలు మంచినీళ్ల కోసం తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు జిల్లా కేంద్రంలోనీ బస్తీలకే మంచినీల సమస్య వస్తే పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆరోపించారు. కొత్తగూడెం మున్సిపాలిటీలో మంచినీటి సమస్య అనేది దీర్ఘకాలిక సమస్యగా ఉందని ప్రజాప్రతినిధులు మారుతున్నారే తప్ప మంచినీటి సమస్య పరిష్కారం కావట్లేదని ఆరోపించారు. ప్రస్తుతం అమృత పథకంలో భాగంగా మంచినీటి పైపులైన్లు వేస్తున్నారని అవి కూడా మిషన్ భగీరథ పైప్ లైన్లు వేసిన దగ్గర వేస్తున్నారు తప్ప మంచినీటి సౌకర్యం లేని దగ్గర పైపులైన్ వేయడం లేదని ఆరోపించారు. అందుకని మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా బోర్లు వేసి ఇంటింటికి నల్లా కనెక్షన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. నూట ఇరవై కుటుంబాలు నివాసం ఉంటున్న రాజీవ్ గృహకల్ప లో ఐదు బ్లాకులకు మంచినీళ్లు సప్లై చేసే మోటార్ నుండి వచ్చే డిస్ట్రిబ్యూషన్ పైపు పగిలిపోవడంతో నీరు వృధాగా పోతుందని ఆయన అన్నారు. పైపు లీకేజీ వలన ప్రజలకు సరిపడా నీళ్లు అందడం లేదని అన్నారు అందుకని తక్షణమే పాత డిస్ట్రిబ్యూషన్ పైపు స్థానంలో కొత్త పైపు వేయాలని డిమాండ్ చేశారు. డ్రైనేజీ వ్యవస్థ కూడా అస్తవ్యస్తంగా ఉండి ప్రజలు దుర్వాసనను భరించలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు స్థానిక సమస్యలను పట్టించుకోకపోతే ప్రజలను సమాయత్వం చేసి పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ కమిటీ సభ్యులు ఆలేటి శ్రీను, నాయకులు లింగయ్య, జలాల్, హరికృష్ణ, సరిత, కీర్తన, సుల్తానా బేగం, తదితరులు పాల్గొన్నారు.

## కౌజు పిట్టల పెంపకం ద్వారా ఆదాయ మార్గాలను విస్తరించాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

### కౌజు పిట్టల పెంపకం యూనిట్, చేపల పెంపకం యూనిట్, కూరగాయల తోటను సందర్శించిన కలెక్టర్







**లక్ష్మిదేవిపల్లి/ సుజాతనగర్ , సూర్య(మేజర్ న్యూస్) –** కౌజు పిట్టల పెంపకం ద్వారా ఆదాయ మార్గాలను విస్తరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. మండలంలోని శేషగిరినగర్ గ్రామ పంచాయతీలో పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపికైన దుర్గాంబిక గ్రామ సంఘంలోని అరుణోదయ గ్రామ సమాఖ్యలోని ప్రణజ కౌజు పిట్టల పెంపకం యూనిట్‌ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తొలిసారిగా కౌజు పిట్టల పెంపకం యూనిట్‌ను ప్రారంభించినందుకు మహిళా సంఘాలను అభినందించారు. ప్రతి మండలంలోని మహిళా సంఘాల సభ్యులు కూడా కౌజు పిట్టలను పెంచుకోవాలని, దాని ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు. ప్రతి 40 రోజులకు ఒక్కసారి వీటిని అమ్ముకోవచ్చని, మార్కెట్‌లో వీటికి మంచి డిమాండ్ ఉందని తెలిపారు. చేపల పెంపక యూనిట్‌ను పరిశీలించి వారికి అనేక సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం సుజాతనగర్ మండలంలోని రవి హైబ్రిడ్ సీడ్స్ వారి క్షేత్రాన్ని సందర్శించి, వారు పండిస్తున్న అన్ని రకాల కూరగాయల తోటలను పరిశీలించారు. జిల్లాలో కనీసం 10 గుంటల స్థలం కలిగిన ప్రతి మహిళా రైతు కూరగాయల సాగు ప్రారంభించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం అవసరమైన మౌలిక వసతులు (జిఐ వైరు, ఎదురు గడలు, పాలిథిన్ పేపర్, విత్తనాలు, పెన్సింగ్) వివరాలతో తక్కువ ఖర్చుతో డీటైల్ ప్రాజెక్ట్ రిపోర్ట్‌ను రెండు రోజుల్లో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఆ ప్రాజెక్ట్ రిపోర్ట్ ఆధారంగా జిల్లాలో 1000 మంది మహిళా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. పైలట్ ప్రాజెక్ట్‌గా లక్ష్మిదేవిపల్లి మండలంలోని రైతు వేదికలో కూరగాయల సాగు, మునగ సాగు, కొర్రమీను చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకాన్ని మహిళా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టి పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం సుజాతనగర్ మండలంలోని నాయకులగూడెం గ్రామంలో కొర్రమీను చేపల యూనిట్‌ను నిర్వహిస్తున్న మండే స్రవంతిని కలెక్టర్ అభినందించారు. అక్కడే కూరగాయలు, కౌజు పిట్టల పెంపకం చేపడితే అదనపు ఆదాయం లభిస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మ, సుజాతనగర్ యం.పి.డి.ఓ, యం.ఆర్.ఓ, లక్ష్మిదేవిపల్లి యం.పి.డి.ఓ, ఎపియం ఫాం, రెండు మండల ఎపియంలు, సిసిలు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులతోనే పూజలు చేద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

### సింగరేణీయులకు డైరెక్టర్ పా గౌతమ్ పొట్రు విజ్ఞప్తి



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** వినాయక చవితి సందర్భంగా సింగరేణి కార్మికులు, అధికారులు మట్టి వినాయక ప్రతిమలతో పూజా కార్యక్రమాలు నిర్వహించాలని, తద్వారా తమ వంతుగా పర్యావరణకు దోహదపడాలని సింగరేణి డైరెక్టర్ పర్సనల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్ గౌతమ్ పొట్రు పిలుపునిచ్చారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో సోమవారం ఆయన మట్టి వినాయక ప్రతిమలను ఉద్యోగులకు, అధికారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణహిత మైనింగ్ కు మారుపేరుగా నిలుస్తున్న సింగరేణి సంస్థ, పర్యావరణహితంగా వినాయక చవితి పండుగను తమ ఉద్యోగులు నిర్వహించుకోవాలన్న ఉద్దేశంతో గత కొన్ని సంవత్సరాలుగా మట్టి వినాయక ప్రతిమలను అందజేస్తుందని, కనుక ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఈ మట్టి ప్రతిమలతో వినాయక చవితిని ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారుచేసిన వినాయక ప్రతిమలు నిమజ్జనం అనంతరం చెరువుల్లో, జలాశయాలలో జల కాలుష్యానికి కారణం అవుతున్నాయని, దీనిని నివారించాలంటే మట్టి విగ్రహాలతో వినాయకుని పూజా కార్యక్రమాలు జరుపుకోవడం ఎంతో శ్రేయస్కరమని, తద్వారా మన పూర్వీకుల సాంప్రదాయాన్ని తిరిగి కొనసాగించిన వారమవుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం మార్కెటింగ్ టి.శ్రీనివాస్, సింగరేణి భవన్ ఉద్యోగులు పాల్గొన్నారు.